vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను
వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే ఛిన్న బాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 104 శుక్రవారం , మే 15, 2026 , పేజీలు -08 వెల : 2 /-

# నీట్-యూజీ2026 రద్దు...
# మోడీ సర్కార్ ఫెయిల్

- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్,మే 14 :** నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల మిగతా2లో...

# కేరళ సీఎంగా వీడీ సతీశన్..

- ఎట్టకేలకు ప్రకటించిన కాంగ్రెస్ ● 10 రోజుల ఉత్కంఠకు తెర
- 18న ప్రమాణ స్వీకారం ● వేణుగోపాల్ వర్గం అసంతృప్తి



**న్యూఢిల్లీ,మే 14 :** కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును కాంగ్రెస్ పార్టీ గురువారం ప్రకటించింది. దీంతో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠ, ఊహాగానాలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సతీశన్ ఎంపికను ఏఐసీసీ కేరళ ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ, రాష్ట్రం కోసం పార్టీ నియమించిన కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. సతీశన్ ఈ నెల 18న మిగతా2లో...

## అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీాల్లో వర్షాలు

- 16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం



**విశాఖపట్నం,మే 14 :** నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. మిగతా2లో...

16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో

# సర్ ప్రక్రియ

- జాబితాలో ఉభయ తెలుగు రాష్ట్రాలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన




2లో

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

- రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం ● జొన్న, మక్కలను రాష్ట్ర ప్రభుత్వమే కొంటోంది
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం,మే 14 :** స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కేందప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రైతులను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. దళారుల దయాదాక్షిణ్యాలపై రైతులు ఆధారపడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం మొక్కజొన్న, జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. కొనుగోళ్లతో రాష్ట్రంపై రూ.4 వేల కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతులు ఆత్మీయ సత్కరం చేశారు. మంత్రిగా నలభై సంవత్సరాలు పూర్తి అయిన మిగతా2లో...



## చివరిగింజ వరకు
# కొంటాం

- మంత్రి ఉత్తమ్ హామీ ● పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

**ఖమ్మం,మే 14 :** రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, మిగతా2లో...

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా
# హైకమిషన్ భేటీ

- కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు



**హైదరాబాద్,మే 14 :** మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం మిగతా2లో...



## బండి భగీరథ్ బెయిల్
# పిటిషన్ విచారణ

- వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు
- బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

**హైదరాబాద్,మే 14 :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై హైదరాబాద్?లోని పేట్ బషీర్‌బాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం భగీరథ్ హైకోర్టును ఆశ్రయించాడు. గురువారం (మే 14) హైకోర్టులో ఈ పిటిషన్?పై విచారణ జరగగా.. భగీరథ్ తరుపున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనాలు విన్న న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ పిటిషన్?పై శుక్రవారం (మే 15) విచారణ మిగతా2లో...

## ఇంటర్ విద్యా విధానంలో
# మార్పులు

- ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్ పరీక్షలు
- మార్పులకు సిద్ధం అవుతున్న బోర్డు



**హైదరాబాద్,మే 14 :** ఇంటర్ విద్యా విధా నంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి కీలక మార్పు లు చేపట్టేందుకు సిద్ధమైంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసింది. కొత్త విధానంలో సైన్స్, మ్యాథ్స్, భాషా విభాగాల్లో పరీక్షల సరళి, మార్కుల విధానం, ప్రాక్టికల్స్ నిర్వహణలో కీలక మార్పులు చోటుచేసు కోనున్నాయి. ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో మాత్రమే ప్రాక్టికల్స్ నిర్వహించగా, కొత్త విధానంలో ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టనున్నారు. మిగతా2లో...

## తాగునీటి పంపకాలపై
## కెఆర్ఎంబి ఉత్తర్వులు



**హైదరాబాద్,మే 14 :** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో తాగునీటి పంపకాలపై కృష్ణానది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ఉత్త ర్వులు జారీ చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగు నీటి అవసరాలపై సమాలోచనలు చేసిన కెఆర్ఎంబి త్రిసభ్య కమిటీ ప్రస్తుత జలాశయాల్లో ఉన్న నిల్వలను, రెండు రాష్ట్రాల అవసరాలు, ఇప్పటికే జరిగిన వినియోగం మిగతా2లో...

# నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడం బాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రు లకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

# ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. కొత్త విధానం ప్రకారం.. ఇంటర్ ఫస్టియర్‌లో, సెకండియర్‌లో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహించనుంది. దీంతో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మ్యాథమేటిక్స్ బోధనలోనూ కీలక మార్పులు తీసుకురానుంది. సంప్రదాయ పద్ధతికి బదులుగా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను అమలు చేయనుంది. దీంతో విద్యార్థులు సూత్రాలను అర్థం చేసుకోవడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించుకోవడం, కాన్సెప్ట్ ఆధారిత విద్యనభ్యసించడం వంటి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మ్యాథ్స్‌లో 75 మార్కులకు ÷నైల్ పరీక్ష నిర్వహిస్తుండగా, కొత్త విధానంలో దాన్ని 60 మార్కులకు తగ్గించనుంది. అదేవిధంగా యాక్టివిటీలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు ప్రాధాన్యం పెంచే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఇంటర్ పరీక్షలు 100 మార్కులకు నిర్వహించగా, ఇకపై వాటిని 80 మార్కులకు నిర్వహించనున్నట్లు సమాచారం. మిగిలిన మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రాక్టికల్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ద్వారా కేటాయించే అవకాశం ఉంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ వంటి భాషా విభాగాల్లో 20 మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు కేటాయించనుంది. ఇందులో ప్రాజెక్టులు సెమినార్లు, అసైన్‌మెంట్లు, క్లాస్‌రూమ్ పనితీరు ఆధారంగా మార్కులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంతమేర తగ్గే అవకాశం ఉందని విద్యా నిపుణులు భావిస్తున్నారు. ఒక్క ÷నైల్ పరీక్ష ఆధారంగా కాకుండా, ఏడాది పొడవునా విద్యార్థుల పనితీరును అంచనా వేసే విధానం అమల్లోకి రానుంది. ఈ సంస్కరణలు జాతీయ విద్యా విధానం(ఔఇఖ)కు అనుగుణంగా తీసుకువస్తున్నట్లు సమాచారం. విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా విద్యా నిపుణులు పేర్కొంటున్నారు. ఇంటర్ విద్యా విధానంలో వస్తున్న ఈ మార్పులు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా తుమ్మలను సత్కరించారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మంత్రి తుమ్మల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పది ఉమ్మడి జిల్లాల పామాయిల్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పెరిగిన సాగు వ్యయాలకు ఎంఎస్‌పి సరిపోవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. వరి ఎంఎస్‌పిని కేవలం 72శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచిందని దుయ్యబట్టారు. మొక్కజొన్న పైనా మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. 10శాతం పెంపుతో రైతులకు న్యాయం జరగదని తెలిపారు. మద్దతు ధరలు కనీసం 30 నుంచి 40 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌పి ప్రకటించడం కాదని.. కొనుగోలు చేయడమే ముఖ్యమని తెలిపారు. ప్రతి పంటలో 75శాతం దిగుబడిని కేంద్రం కొనాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, జొన్నలను ఖాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.పత్తి, వేరుశనగ, సోయాబీన్ ఓ-ూఖలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం పెంచే సంకల్పం కేంద్రానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగుకు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు చేతుల మీదుగా శ్రీకారం చుట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చానని ప్రస్తావించారు. అకాల వర్షాలతో ధాన్యం, మొక్కజొన్న రైతులు కష్టాలు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఆ సమస్యలు చూసిన వారు పామాయిల్ సాగు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్రం సహకరించకున్నా మద్దతు ధరకు పంటలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతాంగం కోసం ఏడాదిలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా ఖర్చు పెట్టామని తెలిపారు. ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగాలు దక్కేలా చంద్రబాబు జీఓ నంబర్ -3 తీసుకువచ్చారని ప్రస్తావించారు. నలభై ఏళ్ల క్రితం రైతాంగం కష్టాలు ఈ తరం వారికి లేవని చెప్పుకొచ్చారు. మారిన కాలానుగుణంగా అన్నదాతలు ప్రకృతి వైపరీత్యాలు, కోతుల బెడద, చీడ పీడలు లేకుండా పామాయిల్ సాగు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పోటీ పడ్డా ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల అశ్వారావుపేటకే ఇచ్చారని ప్రస్తావించారు. హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట ఉందని వ్యాఖ్యానించారు. వ్యవసాయ కళాశాలకు తోడు ఉద్యాన కళాశాల అశ్వారావుపేట కు మణిహారమని ఉద్ఘాటించారు. చంద్రబాబు హెలికాప్టర్ నుంచి చూసి అశ్వారావుపేట పచ్చదనంపై ఆశ్చర్యపోయారని తెలిపారు. లక్షలాది రైతుల తలరాత మారేలా పామాయిల్ సాగు విస్తరణ చేసే అవకాశం భగవంతుడు తనకు ఇచ్చారని తెలిపారు. ఎన్ని పదవులు చేశామని కాదని.. ముందు తరాలకు మేలు చేసేలా తన రాజకీయ ప్రస్థానం ఉంటుందని ఉద్ఘాటించారు. మంత్రిగా నలభై ఏళ్ల ప్రస్థానంలో భద్రాద్రి శ్రీ రాముడు దయవల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని చెప్పుకొచ్చారు.

# అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండ మాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకా శం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగా ళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువా రం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్ లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమో దైనట్టు వివరించింది. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు ఎక్కువగా ఉంటా యని 11 గంటల తర్వాత బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించింది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ వారంపాటు జాగ్రత్తగా ఉండాలని కోరింది.




# డైవర్షన్ రాజకీయం షురూ.. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు..!

**హైదరాబాద్,మే 14 :**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ అరెస్ట్‌కు డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసింది. బండి భగీరథ్‌పై 'పోక్సో' కేసు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ సర్కార్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు పంపింది.పస లేని ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డికి కోర్టు సమన్లు ఇచ్చింది. జూలై 31న విచారణకు హాజరవ్వాలని స్పష్టం చేసింది.

# ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

## - అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,మే 14 :**2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వివిధ శాఖలపై గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఓన్ రెవెన్యూస్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే... 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైందని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ నుంచి రూ.33,679 కోట్లు, గనుల శాఖ నుంచి రూ. 10,300 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చిందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం వృద్ధి నమోదైందని సీఎం వివరించారు.

2026-27 ఆర్థిక సంవత్స రానికి రూ.1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని వెల్లడించారు.

గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయీ సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వ శాఖలు చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, రవాణా, ఎక్సైజ్, గనులు, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, అటవీ, పురపాలక శాఖల అధికారులు హాజరయ్యారు.

# కేరళ సీఎంగా వీడీ సతీశన్..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం వీడీ సతీశన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల పోటీపడ్డారు. ఈ సందర్భంగా సతీశన్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించడంలో ఏఐసీసీ యత్నాలను సమన్వయం చేసి పార్టీ కార్యకలాపాలన్నింటికీ మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు.ప్రచార కమిటీ చైర్మన్‌గా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రమేశ్ చెన్నితలకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ విజయంలో పోషించిన పాత్రను ప్రస్తుతిస్తూ ఆయన నా నాయకుడు కూడా అని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని సాధించడంలో సహాయపడిన లక్షలాదిమంది పార్టీ కార్యకర్తలకు, యూడీఎఫ్ సంకీర్ణ భాగస్వాములకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ నాయకుడిని సీఎంగా ప్రకటించకపోవడంపై కేసీ వేణుగోపాల్ వర్గీయులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దాదాపు 40 నిమిషాలపాటు సమావేశమైన మరుసటి రోజు కేరళ ముఖ్యమంత్రి ప్రకటన వెలువడింది. పార్టీ అధిష్ఠాన వర్గం చర్చలు పూర్తి చేసినట్లు బుధవారం కాంగ్రెస్ ప్రకటించింది. మే 4న కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 140 స్థానాలకు గాను 102 స్థానాలను కైవసం చేసుకున్నప్పటి నుంచి కేరళ తదుపరి ముఖ్యమంత్రిపై నిర్ణయం పెండింగ్‌లో ఉంది. పార్టీ పరిశీలకులు మాకెన్, వాస్నిక్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలిసి వారి అభిప్రాయాలను సేకరించిన తర్వాత కూడా రోజుల తరబడి అనిశ్చితి కొనసాగడంతో పార్టీ కేంద్ర నాయకత్వం విస్తృత సంప్రదింపులు జరిపింది.పార్టీ నాయకత్వం ఆ పదవికి పోటీపడుతున్న ముగ్గురు ప్రధాన అభ్యర్థులతోపాటు కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌తో కూడా చర్చలు జరిపింది. సతీశన్, వేణుగోపాల్, చెన్నితలకు మద్దతు ఇచ్చే వర్గాల మధ్య అంతర్గత పోటీ కారణంగా కేరళలో కాంగ్రెస్ విజయం మరుగున పడింది. ముఖ్యమంత్రి పేరును ప్రకటించడంలో జరుగుతున్న జాప్యం పార్టీ కార్యకర్తలతోపాటు సంకీర్ణ భాగస్వామ్య పక్షాలలో కూడా ఆందోళన రేకెత్తించింది.

# 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ

**న్యూఢిల్లీ,మే 14 :** దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' (సర్) మూడవ దశను ప్రారంభించనున్నట్లు భారత ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లడఖ్ మినహా దేశం మొత్తం 'సర్' పరిధిలోకి వస్తుందని ఈసీ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు, దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్, దాద్రా- నగర్ హవేలి-దమన్-దియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ 'సర్' పక్రియ నిర్వహించనున్నారు. కాగా, 'సర్' మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), జనాభా గణనకు రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సహాయంతో ఇంటింటికి వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని ఈసీ తెలిపింది. మే 30 నుంచి అక్టోబర్ 14 వరకు 'సర్' మూడో దశ పక్రియ జరుగుతుందని పేర్కొంది. జూలై 5 నుంచి అక్టోబర్ 21 వరకు ముసాయిదా ఓటర్ల జాబితాల ప్రచురణ కొనసాగుతుందని ఈసీ వెల్లడించింది.

# తాగునీటి పంపకాలపై కెఆర్ఎంబి ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి)

వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులను ఖరారు చేసింది. మిగిలిన వేసవి కాలానికి సంబంధించి నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి తాగునీటి విడుదలపై ప్రధానంగా చర్చించింది. తాజాగా నీటి కేటాయింపులపై కృష్ణా యాజమాన్య బోర్డు తెలుగు రాష్ట్రాలకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఆగస్టు 15వ తేదీ వరకు కేటాయింపులు జరపాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది.మొత్తం కేటాయింపులు 31 టిఎంసీలు కాగా, తెలంగాణకు నాగార్జునసాగర్ నుంచి 16 టిఎంసీలు, శ్రీశైలం నుంచి 4.5 టిఎంసీలు కలిపి మొత్తం 21 టిఎంసీలు, ఎపికి సాగర్ నుంచి 10 టిఎంసీల నీటిని విడుదల చేయాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, ప్రస్తుతం వేసవి తీవ్రతను పరిగణలోకి తీసుకున్న బోర్డు ఈ నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వాడాలని, సాగునీటికి మళ్లించకూడదని కెఆర్ఎంబి సూచించింది. శ్రీశైలం రిజర్వాయర్‌లో 810 అడుగుల వరకు అందుబాటులో ఉన్న నీటిని తెలంగాణ వాడుకోవచ్చని కెఆర్ఎంబి పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల తాగునీటి అవసరాల కోసం ఈ నీటిని కేటాయించాలని కెఆర్ఎంబిని గతంలో కోరింది.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

చేపడతామని పేర్కొంది. బాధితురాలు పుట్టిన రోజు డేట్స్?పై, గతంలో రాష్ డ్రైవింగ్ కేసులో అమ్మాయి మేజర్ అని పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్ షీట్ పట్ల పోలీసులు విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించింది.నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. అయితే, ముందస్తు బెయిల్ వచ్చే వరకు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని భగీరథ్ తరుపు లాయర్ కోరగా.. మధ్యంతర బెయిల్‌పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

# కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# చివరిగింజ వరకు కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.



# ఇరవెండి గ్రామంలో తుమ్మల ఆత్మీయ భేటీ...

- తాళ్లూరి పంచాక్షరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**వార్తాపత్రిక: భద్రాది కొత్తగూడెం బ్యూరో (మూర్తి) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని ఇరవెండి గ్రామం గురువారం రాజకీయ, సామాజిక వర్గాల సందడితో కళకళలాడింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గ్రామానికి విచ్చేసి తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయ జీవితంలో నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలానికి చేరుకుని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా ఇరవెండి గ్రామానికి చేరుకుని పంచాక్షరయ్య నివాసంలో ఆత్మీయంగా భేటీ అయ్యారు. మంత్రి రాక సందర్భంగా గ్రామ ప్రజలు, అభిమానులు, ట్రస్టు సభ్యులు ఉత్సాహంగా స్వాగతం పలికారు. పంచాక్షరయ్య కుటుంబ



సభ్యులు సంప్రదాయబద్ధంగా ఆహ్వానించి మంత్రికి ఘన స్వాగతం అందించారు. తన నివాసానికి విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తాళ్లూరి పంచాక్షరయ్య శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడిగా తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సేవలను పంచాక్షరయ్య అభినందించినట్లు సమాచారం. అదే విధంగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్న తాళ్లూరి పంచాక్షరయ్య సేవలను మంత్రి ప్రశంసించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు, రైతుల పరిస్థితులు, సాగునీటి అవసరాలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై ఇద్దరూ కొద్దిసేపు చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా కలిసి పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఇరవెండి గ్రామంలో జరిగిన ఈ ఆత్మీయ భేటీ స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంత్రిని కలిసేందుకు పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, అభిమానులు, గ్రామ ప్రజలు అక్కడికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటనతో ఇరవెండి గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొంది. రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు ఈ భేటీని విశేషంగా చర్చించుకున్నారు.

# రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్



**రంగారెడ్డి జిల్లా గండిపేట్ (ప్రతినిధి) :** వార్తాపత్రిక గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం నిర్వహించబడింది. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షా సమావేశానికి గౌరవ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా జిహెచ్ఎంసివాటర్ వర్క్స్ మరియు విద్యుత్ శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులపై చర్చించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, వాటర్ వర్క్స్ మరియు విద్యుత్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతు
నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలం మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగింది.

# భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**వార్తాపత్రిక: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) :**భద్రాచలం, మే 14: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన మంత్రికి దేవస్థానం ఈవో దామోదర్ రావు, అర్చక స్వాములు దేవస్థాన సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద పూజలు నిర్వహించిన మంత్రి అనంతరం గర్భగుడిలో ప్రత్యేక సేవల్లో పాల్గొన్నారు. తర్వాత లక్ష్మీ తాయారు అమ్మవారిని, ఆంజనేయస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు స్వామివారి పట్టు వస్త్రాలు, జ్ఞాపికను అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాచలం క్షేత్రం దక్షిణ భారతదేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా శ్రీరామ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందన్నారు. ప్రతి ఇంటిలో, ప్రతి గ్రామంలో కళ్యాణాలు జరుపుకునే కలియుగ రాముడు భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి అని పేర్కొన్నారు. 1986లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో భద్రాచలం అభివృద్ధికి విశేష కృషి జరిగిందని, అదే ఏడాది మే 14న తాను మంత్రిగా ప్రమాణస్వీకారం చేశానని మంత్రి గుర్తు చేసుకున్నారు. తాను ఏ ప్రభుత్వంలో ఉన్నా భద్రాచలం పట్టణం, మన్యం ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి పనిచేశానన్నారు. ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో భద్రాచలం దేవస్థానం పునరుద్ధరణ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. సుమారు రూ.350 కోట్లతో అభివృద్ధి పనులకు భూమిపూజ ఇప్పటికే జరిగిందని, ఈ నెలలోనే పనులు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధమయాయని వెల్లడించారు. ఆగమశాస్త్రం, వేద పండితుల సూచనలకు అనుగుణంగా క్షేత్రాభివృద్ధి చేపడతామని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ భద్రాద్రి పుణ్యక్షేత్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. దేవస్థానం, ఇరిగేషన్, ఆర్అండ్బి శాఖల అధికారులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పనుల పురోగతిపై సమీక్షిస్తామని చెప్పారు. పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రసాద్ పథకం పనులు కూడా భక్తులకు ఆటంకం కలగకుండా సమన్వయంతో కొనసాగిస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెల్లం వెంకట్రావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సోడా చైర్మన్ పువ్వాడ దుర్గాప్రసాద్, సర్పంచ్ పూణెం కృష్ణ, భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# "వాక్ ఫర్ వాటర్" పాదయాత్ర విజయవంతానికి సన్నాహక సమావేశం..



**రంగారెడ్డి జిల్లా గండిపేట (ప్రతినిధి) వార్తాపత్రిక:** రాజేంద్రనగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టనున్న "వాక్ ఫర్ వాటర్" పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అనేక కాలనీల్లో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో, ఆయా కాలనీ అసోసియేషన్లతో సమన్వయం పెంచి నీటి సమస్యపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని నిర్ణయించారు. నీటి ఎద్దడి సమస్య కేవలం తాత్కాలిక చర్యలతో కాకుండా, దీర్ఘకాలిక మరియు శాశ్వత పరిష్కారంతో మాత్రమే నివారించవచ్చని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ప్రజలకు నీటి సమస్య తీవ్రతను తెలియజేస్తూ, వారి మద్దతు కూడగట్టేందుకు "వాక్ ఫర్ వాటర్" పాదయాత్రను ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ప్రజలందరూ ప్రత్యక్షంగా పాల్గొనే విధంగా పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. పాదయాత్ర కిస్మత్పూర్ డివిజన్ నుంచి బండ్లగూడ డివిజన్ మీదుగా హైదర్శకోట్ డివిజన్ పరమేష్ కేఫ్ చౌరస్తా వరకు ఉంటుందని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ బిఆర్ఎస్ అధ్యక్షులు, రావుల కొల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్, మంద రవీందర్ రెడ్డి, మాజీ మేయర్, లతా ప్రేమ్ గౌడ్, నాయకులు రాముడు యాదవ్, మన్నె నవీన్, శాంతి నాయక్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతనంగా ప్రారంభించిన గుంతకల్ మార్కాపురం రైళ్లను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలి

- రైల్వే స్టాపింగ్,రిజర్వాయర్ నిర్మాణం కోసం ఎంపీ,ఎమ్మెల్యేలను కలిసిన తుగ్గలి నవీన్ రెడ్డి

**తుగ్గలి మే 14(వార్తాపత్రిక):-** ఈనెల 12వ తేదీన నూతనంగా ప్రారంభించిన గుంతకల్ -- మార్కాపురం (57407), మార్కాపురం-- గుంతకల్ (57408) రైళ్లను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలని కర్నూలు జిల్లా ఎంపీ బస్తిపాటి నాగం జుకు, పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శాంబాబుకు పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి గురువారం రోజున వారి స్వగృహాలకు వెళ్లి వారిని ఘనంగా సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు. సుదూర ప్రాంతాల ప్రజలు తుగ్గలి రైల్వే స్టేషన్ నందు రైల్వే సేవలను ఎంతో వినియోగించుకుంటున్నారని, ఆస్పత్రులకు వెళ్లేవారు రైల్వే సేవలను చక్కగా వినియోగించుకుంటున్నారని ఆయన తెలియజేశారు. తుగ్గలి రైల్వే స్టేషన్ నుండి టికెట్ల రూపంలో రైల్వేకు మంచి ఆదాయం కూడా వస్తుందని ఆయన తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎంపీ,ఎమ్మెల్యే లు తుగ్గలి



నందు రైలు ఆగేలా తగిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సంబంధిత రైల్వే అధికారులతో ఫోన్ నందు మాట్లాడి తుగ్గలి నందు ఆ రైళ్లను ఆపాలని రైల్వే అధికారులకు సూచించినట్లు బిజెపి నాయకులకు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజశారు. అదేవిధంగా పత్తికొండ,మద్దికేర,తుగ్గలి మండలాల రైతులు,ప్రజల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని రిజర్వాయర్ నిర్మాణం కొరకు ఎంపీ,ఎమ్మెల్యేలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రిజర్వాయర్ అంశాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లి మూడు మండలాల ప్రజల నీటి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీ,ఎమ్మెల్యేలను కోరినట్లు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా శుక్రవారం రోజున గుంతకల్ మార్కాపురం రైలు నిలుపుదల విషయంపై గుంతకల్ డిఆర్ఎం ను కలసి మర్యాదపూర్వకంగా కలిసి తుగ్గలి గ్రామ ప్రజల తరపున గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేయునట్లు బిజెపి నాయకులు నవీన్ రెడ్డి తెలియజేశారు. తుగ్గలి నందు రైలు నిలుపుదల కొరకు, రిజర్వాయర్ నిర్మాణంతో త్రాగు మరియు సాగు నీరు సమస్య లేకుండా ప్రజల తరపున నిరంతరం పోరాటం చేస్తానని తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తుగ్గలి మండలాధ్యక్షులు లక్ష్మన్న,మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మణస్వామి, అనిల్ రెడ్డి,ఆటో యూనియన్ లీడర్ శేఖర్,సాలప్ప, గౌడ్,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా లక్కినేని శ్యాంబాబు నియామకం



**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 14 :**ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతే ధ్యేయంగా టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా లక్కినేని శ్యాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీఆదేశాల ప్రకారం జారీ చేసిన నియామకపు ఉత్తర్వులను,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట లక్ష్మీ ప్రసన్న శ్యాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా లక్కినేని శ్యాంబాబు మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఎంపీ బలరామ్ నాయక్,జిల్లా అధ్యక్షురాలు తోట లక్ష్మీ ప్రసన్న,రాష్ట్ర మంత్రులకు మరియు నియోజకవర్గ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బేతంపూడిలో విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన సదస్సు



**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 14 :**మండలంలోని బేతంపూడి గ్రామంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘ సభ్యులకు"విత్తనోత్పత్తి" పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.టి.భరత్ మాట్లాడుతూ,రైతులు మార్కెట్ డిమాండ్కు అనుగుణంగా వరి రకాలను ఎంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన రకాలను సాగు చేయడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. సాంకేతిక సహకారంతో వరి మరియు కంది పంటల్లో విత్తనోత్పత్తి చేపట్టే విధానాలను ఆయన రైతులకు వివరించారు. బేతంపూడి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు లక్కినేని సురేందర్ మాట్లాడుతూ...అధిక దిగుబడి కోసం రైతులు పోటీపడి అవసరానికి మించి రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి జీలుగ,జనుము,పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట పైర్లను సాగు చేసి భూమిలోనే కలియదున్నాలని కోరారు. ఉద్యాన శాస్త్రవేత్త బి.శివ మాట్లాడుతూ,రైతులు ఒకే రకమైన పంటలను పండించకుండా పంట మార్పిడి పద్ధతులు పాటించాలని సూచించారు. దీనివల్ల సుస్థిర ఆదాయం లభించడంతో పాటు నేల తల్లి ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈఓ,అభ్యుదయ రైతులు మరియు సుమారు 40 మంది రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని

- సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్

**వార్త ప్రతిక :-కురవి :**జర్నలిస్ట్ సమాజం ఆత్మగౌరవానికి భంగం కలిగించేవిధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ వీరన్న నాయక్ పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని, జర్నలిస్ట్ లకు డాక్టర్ వీరన్న బహిరంగ క్షమాపణ చెప్పాలని టియుడబ్ల్యూజె (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ.. అంశంపై కురవి మండల జర్నలిస్ట్ లతో గురువారం మాట్లాడిన అనంతరం జిల్లాప్రదానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి పదవిలో ఉండి.., బిజేపి ఎంపి తో కురవి ఆలయంలో పూజాకార్యక్రమంలో పాల్గొనడం. సెల్ఫీలు దిగడం డాక్టర్ వీరన్ననాయక్ బహిరంగంగానే చేసారన్నారు. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ కురవి మండలానికి చెందిన జర్నలిస్ట్ సహదేవ్ వార్త రాసాడని.., దానికి వివరణ ఇచ్చుకునే ప్రయత్నమో.., లేదంటే ఎందుకు సెల్ఫీలు దిగాల్సివచ్చిందో తెలియజేయకుండా. తానే జర్నలిస్ట్ లపై సోషల్ మీడియాలో ప్రతిదాడికి దిగాడని, సహదేవ్ తోపాటు..., జర్నలిస్ట్ లందరిని పలుచని చేసే విధంగా పోస్టింగ్ లు చేయడమేకాకుండా, జర్నలిస్ట్ ల సామాజిక గౌరవాన్ని, వృత్తిపరమైన విలువలను పట్టించుకోకుండా డాక్టర్ వీరన్న



వ్యాఖ్యలు చేసారన్నారు. అయినప్పటికీ ఈ..విషయాన్ని వివాదం చేయకూడదని, కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే చర్చించాలని ఆలోచనతో కురవి మండల జర్నలిస్ట్ లు ప్రయత్నం చేసినా. డాక్టర్ వీరన్న పద్దతిలో మార్పురాలేదని, పార్టీ ముఖ్యనాయకులు చెప్పిన పట్టింపులేని దోరణితో వ్యవహరిస్తున్నాడని శ్రీనివాస్ అన్నారు. మార్పు రావాలని., చేసిన తప్పిదాన్ని తెలుసుకొవాలని, జర్నలిస్ట్ ల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ జర్నలిస్ట్ లతో ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారని వారి స్వంత నియోజకవర్గంలో కాంగ్రెస్ రాష్ట్రస్థాయి నాయకుని తీరు ఇలా ఉండడం విచారకరమని శ్రీనివాస్ తెలిపారు. సంఘటన జరిగి చాలా రోజులైన ఇప్పటివరకు సంయమనంతోనే వ్యవహరించామని గుర్తుచేసారు. చేసిన తప్పును, పొరపాటు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోనట్ల యితే..మొదట డోర్నకల్. నియోజ కవర్గవ్యాప్తంగా తర్వాత మహబూ బాబాద్ జిల్లావ్యాప్తంగా టియుడబ్ల్యూజ(ఐజేయు) అధ్వర్యంలో జర్నలిస్ట్ లను అందరిని కలుపుకొని నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లాప్రదానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి హెచ్చరించారు.

# రహదారిపై మృత్యుపాశాలుగా మారుతున్న భారీ వాహనాలు తక్షణమే నిషేధం విధిస్తూ సర్పంచ్ బోడ బాలు నాయక్ సంచలన నిర్ణయం





**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 14 :**"ప్రజల ప్రాణాల కంటే మాకు ఏదీ ముఖ్యం కాదు.రోడ్డు పక్కన అక్రమంగా నిలిపే వాహనాలు అమాయకుల పాలిట యమపాశాలుగా మారుతుంటే చూస్తూ ఊరుకోలేం"అని టేకులపల్లి గ్రామ సర్పంచ్ బోడ బాలు నాయక్ ఉద్వేగభరితంగా ప్రకటించారు.టేకులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు,మరెన్నో కుటుంబాలు వీధిన పడకుండా చూసేందుకు ఆయన అత్యంత కఠినమైన నిర్ణయాలను తీసుకున్నారు.గత 20 రోజులుగా టేకులపల్లి పరిధిలోని భారత్ పెట్రోల్ బంక్ నుండి గోలియతండ హెచ్.పి.పెట్రోల్ బంక్(సేవాలాల్ గుడి)వరకు గల ప్రధాన రహదారి రక్తసిక్తమవుతోంది.ఈ స్వల్ప వ్యవధిలోనే 10 ఘోర ప్రమాదాలు జరగడం పాలకవర్గాన్ని,స్థానిక ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.ముఖ్యంగా నిన్న రాత్రి మూడ్ నాగేష్ యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది.ఇటీవల జరిగిన ప్రమాదంలో స్థానిక హోల్‌సేల్ వ్యాపారి రాయల రాజేష్ మృత్యువాత పడటం తీరని లోటని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.కష్టపడి పని చేసుకునే వ్యక్తి ఇలా అకాల మరణం చెందడం ఆ కుటుంబానికి మాత్రమే కాదు,మొత్తం గ్రామానికే పెద్ద దెబ్బ అని ఆయన పేర్కొన్నారు.అలాగే,రోడ్డు ప్రమాదాల్లో మూగజీవాలైన రెండు బర్రెలు మృతి చెందడం కూడా ట్రాఫిక్ అస్తవ్యస్తతకు నిదర్శనమని ఆయన అన్నారు.రహదారికి ఇరువైపులా భారీ వాహనాలను(లారీలు,ట్రక్కులు,కంటైనర్లు)నిలపడం వల్ల రోడ్డు ఇరుకుగా మారుతోంది.ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం,మలుపుల వద్ద అవగాహన లోపించడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.ఈ పరిస్థితిని సమీక్షించిన సర్పంచ్,నేటి నుండి సేవాలాల్ గుడి వరకు ఎటువంటి భారీ వాహనాలను నిలపడంపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు.ఈ నిషేధం కేవలం హెచ్చరిక మాత్రమే కాదు,దీని వెనుక చట్టబద్ధమైన అధికారాలు ఉన్నాయని సర్పంచ్ గుర్తు చేశారు.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం గ్రామ పంచాయతీకి ఈ అధికారాలు ఉన్నాయి.చట్టంలోని సెక్షన్ల ప్రకారం గ్రామ పరిధిలోని ప్రజల ప్రాణాలకు,ఆస్తులకు హాని కలిగించే ఏ చర్యలనైనా అడ్డుకునే అధికారం పంచాయతీకి ఉంది.రహదారులపై రాకపోకలకు అడ్డుగా ఉండే వాహనాలను లేదా ఇతర వస్తువులను తొలగించే అధికారం,వాటిపై జరిమానా విధించే అధికారం గ్రామ పంచాయతీకి కల్పించబడింది.నిబంధనలు ఉల్లంఘించే వాహన యజమానులకు మొదటి విడతగా భారీ జరిమానా,ఈ సమస్య పరిష్కారానికి కేవలం పంచాయతీ మాత్రమే కాకుండా,మండల స్థాయి అధికారులు కూడా కదలాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.పదే పదే ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేసేలా పోలీసు శాఖకు సిఫార్సు చేయడం జరుగుతుంది.ఈ బ్లాక్ స్పాట్ వద్ద నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించి,అక్రమంగా నిలిపే వాహనాలపై కేసులు నమోదు చేయాలి.మండల యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి,ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.ఈ ప్రాంతాన్ని అత్యంత ప్రమాదకరమైన జోన్‌గా ప్రకటించి,తక్షణమే స్పీడ్ బ్రేకర్లు,రేడియం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు."డ్రైవర్ సోదరులకు నా విన్నపం ఒకటే...మీరు రోడ్డు పక్కన బండి ఆపి విశ్రాంతి తీసుకునే నిమిషం కాలం,ఇంకొకరి జీవితాంతం విశ్రాంతికి కారణం కాకూడదు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదు.నియమాలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు."అని బాలు నాయక్ స్పష్టం చేశారు.టేకులపల్లి గ్రామ అభివృద్ధికి,ప్రజల రక్షణకు తాము కట్టుబడి ఉన్నామని,ఈ నిర్ణయానికి ప్రజలందరూ,వాహనదారులు సహకరించాలని సర్పంచ్ కోరారు.ప్రమాద రహిత టేకులపల్లిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని,అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఆడబిడ్డ పెళ్లికి'సర్పంచ్ సురేష్'భరోసా:మేనమామ కట్నంగా రూ.5,016 అందజేత



**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 14 :**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ టేకులపల్లి మండలం మొక్కంపాడు సర్పంచ్ బానోత్ సురేష్ మానవత్వాన్ని చాటుకున్నారు.గ్రామంలో ఏ ఆడబిడ్డ పెళ్లి జరిగినా తన వంతు సాయం చేస్తానన్న మాట ప్రకారం,గురువారం జరిగిన ఓ వివాహానికి ఆయన ఆర్థిక సాయం అందజేశారు.మొక్కంపాడు గ్రామానికి చెందిన బానోత్ వెంకన్న,జ్యోతి దంపతుల కుమార్తె మాధురి వివాహం గురువారం వైభవంగా జరిగింది.ఈ వేడుకకు హాజరైన సర్పంచ్ బానోత్ సురేష్,నూతన వధూవరులను ఆశీర్వదించి,తన సొంత నిధుల నుండి రూ.5,016 నగదును మేనమామ కట్నంగా(పెళ్లి కానుక) అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ "ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాను.పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ,హామీ ఇవ్వని సంక్షేమ పనులను కూడా బాధ్యతగా చేస్తాను.పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు నా వంతు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్,గ్రామ వార్డు సభ్యులు,స్థానిక యువకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కోలేటి భవానీశంకర్ సస్పెన్షన్

### పార్టీ వ్యతిరేక కార్యకలాపాలే కారణం: మండల అడహాక్ కమిటీ



**వార్తాపత్రిక: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) :**పినపాక, మే 14: పార్టీ సిద్ధాంతాలు, కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు పినపాకకు చెందిన కోలేటి భవానీశంకర్‌ను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మండల బీఆర్ఎస్ అడహాక్ కమిటీ ప్రకటించింది. గురువారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో నిర్వహించిన ముఖ్య కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల అడహాక్ కమిటీ అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ మంత్రిని ప్రశంసిస్తూ ప్రెస్‌నోట్లు విడుదల చేయడం, ప్రెస్‌మీట్లు నిర్వహించడం పార్టీ వ్యతిరేక చర్యగా భావించామని తెలిపారు. ఇతర మండలాల బీఆర్ఎస్ నాయకులకు ఫోన్లు చేసి కాంగ్రెస్ పార్టీ మంత్రిని కలవాలని, సంబరాల్లో పాల్గొనాలని కోరడం కూడా పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మంత్రిని పొగడుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వంటి చర్యల నేపథ్యంలోనే భవానీశంకర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై కోలేటి భవానీశంకర్‌కు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు.
ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి భద్రయ్య, దాట్ల వాసుబాబు, పీఏసీఎస్ చైర్మన్ రవివర్మ, పోలిశెట్టి సత్తిబాబు, గుమ్మడి గాంధీ, రాయల బాబు, బత్తుల వెంకటరెడ్డి, దొడ్డా శ్రీనివాస్ రెడ్డి, కొండేరు నాగభూషణం, ముక్కు నాసర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ మంత్రిగా రాజీనామా చేయాలి

### సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ డిమాండ్



**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**బీజేపీ, బిఆర్ఎస్ నాయకులను చూస్తే మహిళలు బయపడుతున్నారు కేంద్ర మంత్రిగా బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి అని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ డిమాండ్ చేశారు. ఈరోజు మేడారం చెర్ప రవీందర్ మాట్లాడుతూ హిందూ మహిళాని రేప్ చేసిన బండి సంజయ్ కొడుకు బండి భగీరత్ హనీ ట్రాప్ పేరుతో పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయి అని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయ్ అని దొంగ నాకొడుకుని వెంటనే అరెస్ట్ చేయాలి అని, తాడ్వాయి మండలంలో బీజేపీ బిఆర్ఎస్ నాయకులను మహిళాలు చూసి భయపడుతున్నారు అని బీజేపీ, బిఆర్ఎస్ పరిపాలనలోనే ఎక్కువ రేప్ కేసులు జరిగాయి అని, బీజేపీ తెరాస నాయకులె రేప్ కేసులలో ఉంటున్నారు అని అన్నారు

## మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి అని అంటున్నసర్పంచ్ దిడ్డి మోహన్ రావు

**- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని కాటాపూర్ సర్పంచ్ దిడ్డి మోహన్ రావు అన్నారు.**




**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :** కాటాపూరములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం సర్పంచ్, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు, మహిళ సంఘాలు మన ఊరు మన బడి కార్యక్రమాన్ని నిర్వహించారుఅనంతరం సర్పంచ్ దిడ్డి మోహన్ రావు మాట్లాడుతూ ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మన కాటాపూర్ స్కూల్ 100 % రిజల్ట్స్ సాధించిందిఅలాగే కాటాపూర్ విద్యార్థిని మహమ్మద్ కౌనేన్ మండల స్థాయిలో 1 st ర్యాంక్ సాధించిందని సర్పంచ్ దిడ్డి మోహన్ రావు అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు సయ్యద్ హుస్సేన్ రజాక్, యాదిరెడ్డి,పల్నాటి ముకుందం రహిమాన్ యూత్ నాయకులు తడక హరీష్ పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- తొర్రూరు లేబర్ ఆఫీసర్ రవి**




**వార్త ప్రతిక:-తొర్రూరు :**వేసవి కాలం. దృష్ట .ప్రజలు.ప్రయాణికులు, బాటసారిలా దాహం తీర్చ డానికి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సద్వి నియోగం చేసుకోవాలని తొర్రూరు లేబర్ ఆఫీ సర్ రవి తెలిపారు. గురువారం తొర్రూరు పట్టణంలోని స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సం ఘం ఆధ్వ ర్యంలో అమ్మపురం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని అభిన ందిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్ గద్దల రామచందర్, జిల్లా ఇన్చార్జ్ మం గళపల్లి శ్యాంసుందర్, డివిజన్ అధ్యక్షుడు గద్దల అంజిబాబు, ప్రధాన కార్యదర్శి అన్నపురం గుం శావళి, మండల అధ్యక్షుడు చిన్నాల స్వామి, యాకయ్య, అశోక్, శుక్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎన్ రాజు

**- బండి భగీరథను అరెస్టు చేయాలి**



**వార్త పత్రిక షాద్ నగర్ మే:**షాద్ నగర్ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ కేంద్రమంత్రి బిజెపి నాయకుడు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ షాద్ నగర్ కమిటీ డిమాండ్ చేసిందిఈ సందర్భంగా వారు ఫరూఖ్ నగర్ తాసిల్దార్ విన్నవిస్తూ సిపిఎం జిల్లా నాయకులు ఎన్ రాజు పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడారు గతంలో అనేక ఘటనలు జరిగిన సందర్భంగా పేదవాళ్లు బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి ప్రజలను ఎన్కౌంటర్లు చేసిన దాఖ లాలు ఉన్నాయి అరెస్టు చేసి జై లలోపెట్టిన పరిస్థితుల్లో ఉన్నా యి ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం మంత్రి అయినటువంటి కుమారుడు కాబట్టే తెలం గాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు పైకి మాత్రం కాంగ్రెస్ బిజెపి ఒకరినొకరు వ్యతిరేకిస్తున్నట్టుగా గొడవలు పడుతున్నట్టుగా సోషల్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా సాక్షిగా మాట్లాడుతారు కానీ ఆచరణకు వచ్చే వరకు మాత్రం దొందు దొందే అన్నట్టుగా వివరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసు నమోదు చేసి జైల్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది ఈ కేసులో ఉన్న ఆరోపణలు అత్యంత సున్నితమైనవి. ముఖ్యంగా మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, మత్తు పదార్థాలు ఇచ్చి దుర్వినియోగం చేశారనే ఆరోపణలు సమాజాన్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఇలాంటి కేసుల్లో చట్టం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా మరియు వేగవంతంగా పనిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది.భారతీయ న్యాయ సంహిత పోక్సో చట్టం--2012 మరియు మహిళలపై నేరాలకు సంబంధించిన చట్టాల ప్రకారం మైనర్ బాలికలపై లైంగిక నేరాలు అత్యంత తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయి. అందువల్ల వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం, బాధితుల గోప్యతను కాపాడడం, వైద్య పరీక్షలు నిర్వహించడం, నిందితులను విచారణకు హాజరు పరచడం, అవసరమైతే అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచడం, వేగవంతమైన దర్యాప్తు జరపడం వంటి చర్యలు చట్టబద్ధమైన విధులు. ఈ క్రమంలో అధికారులు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా విధులు నిర్వర్తించాలి.
ఒక సాధారణ వ్యక్తిపై ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు పోలీసులు వేగంగా స్పందించే పరిస్థితులు మనం చూస్తున్నాం. అదే విధంగా ఈ కేసులో కూడా చట్టం అందరికీ సమానంగా అమలవుతుందనే నమ్మకం ప్రజల్లో కలిగేలా ప్రభుత్వం వ్యవహరించాలి. నిందితుడు అధికార పార్టీకి చెందిన ప్రముఖ నేత కుటుంబ సభ్యుడని కారణంగా విచారణలో ఆలస్యం, నిర్లక్ష్యం లేదా రాజకీయ ప్రభావం ఉండకూడదు.అదేవిధంగా ప్రజాప్రతినిధులు మరియు రాజకీయ పార్టీలు మహిళల భద్రత, మైనర్ల రక్షణ మరియు న్యాయం వంటి అంశాలపై స్పష్టమైన వైఖరిని ప్రకటించి, న్యాయ ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలి. నేరారోపణలు ఎదుర్కొంటున్న వారిని రాజకీయంగా కాపాడే ప్రయత్నాలు ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకాన్ని దెబ్బతీస్తాయి.కాబట్టి ఈ కేసులో పూర్తి స్థాయి, నిష్పక్షపాత, పారదర్శక మరియు వేగవంతమైన విచారణ జరిపి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని, జరిగేలా ప్రభుత్వం మరియు పోలీసు అధికారులు చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా ము ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కావలి రాజు బేరి శ్రీనివాస్ లక్ష్మి అంజమ్మ సి.రాజు .తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం రైతులదోపిడిని ఆపాలి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- రాష్ట్రంలో మహిళల పై జరుగుచున్న అరాచకాల పై స్పందించాలి
- అగ్రకుల దిశ పై స్పందించినట్లు ఇప్పుడు మహిళా సంక్షేమ శాఖ మంత్రి స్పందించాలి
- బండి భగీరథ్ ను అరెస్టుచేసి శిక్షించాలి
- లంబాడీ న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దేవా నాయక్ డిమాండ్



**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**రాష్ట్రంలో రైతు ఎంతో కష్టపడి పండించిన వరి మొక్కజొన్నలు కొనడంలో ప్రభుత్వం విఫలమైందని దేవా నాయక్ ఆరోపిస్తున్నారు అకాల వర్షాలు కురుస్తూ పండించిన పంటలు నీటిపాలు అవుతున్నా ప్రభుత్వం తనకేమీ పట్ట నట్లుగా వ్యవహరించడం బాధాకరం రైతు కన్నీటి గోస తాకి ప్రభుత్వం పోతుందని ఇప్పటికే రైతుకు గిట్టుబాటు ధర లేక హరికోస పడుచుంటే తమాషా చూస్తున్నారు వ్యాపారస్తులు ప్రభుత్వ సంస్థలు రైతు వద్ద క్వింటాలుకు 4నుండి 8కిలోల వరకు తరుగు పేరుతో దోచుకుంటున్నారని ఇది మంత్రికి కనబడుట లేదా వినబడుట లేదా అని దేవా నాయక్ విచారం వ్యక్తం చేశారు ప్రభుత్వం. ఇప్పటికైనా స్పందించి రైతు సమస్యలు పట్టించుకోవాలని తరుగు పేరుతో చేసే దోపిడీని ఆపాలని డిమాండ్ చేశార ప్రతి మంత్రిత్వ శాఖ బాధ్యతగా వ్యవహరించాలని తను అధికారంలో లేనప్పుడు మహిళలకు అవమానం జరిగినప్పుడు పెగిలిన గొంతుక ఇప్పుడు ఎందుకు మూగ బోయిందని కేంద్ర మంత్రి కుమారుడు అంటే మంత్రికి అంత బయమేందుకని దేవా నాయక్ నిలదీశారు పేదవారికి ఒక న్యాయం కేంద్రమంత్రికి ఒక న్యాయమా ఒక మహిళకు జరిగిన అవమానంపై రాష్ట్ర మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు కదా అయినా ఎందుకు ఒక మహిళగా మంత్రిగా ఎందుకు నోరు మెదపడం లేదని దేవా నాయక్ దుయ్యబట్టారు రైతులు ఏడ్చినా మహిళలు కన్నీళ్లు పెట్టినా వారి గోస తాకి పోవడం ఖాయం అని దేవా నాయక్ హెచ్చరించారు

## ఉప్పర్ పల్లి గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం...

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న**




**వార్తాపత్రిక,నారాయణపేట జిల్లామక్తల్ఉప్పరపల్లి గ్రామంలో :** పాలన-ప్రగతి ప్రణాళిక (99 రోజులు)లో భాగంగా 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు విద్యావారోత్సవాలు నిర్వహిస్తు న్నం దున ఈరోజు ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్ర మాన్ని ఉప్పర్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో బడిబాట ర్యాలీ మరియు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాసన్నోల్ల రవితేజ గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేటు కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యనుఅందిస్తుందని, విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని కూడా అందిస్తుందాన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం ప్రధానో పాధ్యాయులు రవీందర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం లో కూడా బోధించడం జరుగుతుందని, విద్యార్థులకు పుస్తకాలతో పాటు ముట్టు పుస్తకాలు కూడా అందించడం జరుగుతుందని కావున చిన్నారి విద్యార్థినీ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాల్సిందిగా కోరడం జరిగింది. కార్యక్రమంలో గ్రామస్థులు సాయిలు, యువరాజ్, శేఖర్, శ్యామ్,రాజు ,నర్స మ్మ,సెక్రెటరీ సాయి నాథ్,విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పావని, జగదీష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బయ్యక్కపేట ప్యాక్స్ సెంటర్‌లో ప్రశాంత వాతావరణంలో వరి బస్తాల లోడింగ్

- రైతులకు భరోసా ఇచ్చి వరి బస్తాల లోడింగ్ సజావుగా సాగేలా పోలీసుల నిఘా.
- లారీ యూనియన్ సహకారంతో బయ్యక్కపేటలో వరి తరలింపు ప్రారంభం
- విధినిర్వహణలో ఆదర్శంగా నిలిచిన మేడారం నార్లపూర్ ఎస్‌ఐ అచ్చ కమాలకర్.



**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :** ములుగు జిల్లా, ఎస్ ఎస్ తాడ్వాయి మండలం బయ్యక్కపెట ప్యాక్స్ సెంటర్ వద్ద వరి బస్తాల లోడింగ్ పనులు ఎస్.ఐ. నార్లాపూర్ పర్యవేక్షణలో ప్రశాంతంగా సాగాయి.రైతులు లారీలు లేక ఇబ్బంది పడటంతో లారీ యూనియన్ వారితో మాట్లాడి ఒక లారీనీ పిలిపించి లోడ్ చేయించడం జరిగింది అదే విధంగా ప్రతి రోజు ఒక లారీ వచ్చే విధంగా చొరవ తీసుకోవడం జరిగింది .దీనితో రైతులు కూడా ఎస్ఐ చొరవను చూసి హర్షం వ్యక్తం చేశారు.

# అణగారిన వర్గాల ఆత్మగౌరవ చిహ్నం పిడమర్తి



**వార్త ప్రతిక:-తొర్రూరు :** దళితులు, అణగారిన వర్గాల ఆత్మగౌరవ చిహ్నం పిడమర్తి రవి అని దళిత ఉద్యమ నేత, సామాజిక ఉద్యమకారుడు మాంకాల మల్లేష్ అన్నారు.
రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలు సన్నిహితులు, అభిమానుల నడుమ గురువారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో నిర్వహించారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కుట్టు శిక్షణ పొందే మహిళల మధ్య కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఉస్మానియా జేఏసీ చైర్మన్ గా కీలకంగా వ్యవహరించి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేయడంలో పిడమర్తి పాత్ర ఎనలేనిదన్నారు. అంటరానితనం అనే అమానవీయ దురాచారానికి అత్యంత దారుణంగా బలైపోయిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేయాలని పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. సామాజిక ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించి అణగారిన వర్గాలకు గొంతుగా మారాడని కొనియాడారు. మాదిగ జేఏసీ, బహుజన స్టూడెంటు ఫెడరేషన్ లు స్థాపించి అణగారిన వర్గాలను జాగృతం చేశాడని గుర్తు చేశారు. త్యాగాలే పునాదిగా దళితులు నిమ్న వర్గాల అభ్యున్నతికి పాటు పడుతున్న పిడమర్తికి రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకుడు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, ప్రతినిధులు రాయిశెట్టి ఉప్పలయ్య, మంగళపల్లి స్వామి, చిలుక మల్లేష్, యాకయ్య, సామాజిక కార్యకర్త మంగళపల్లి బాలాజీ, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు నాగరాజు, నరేష్, గుడెల్లి దయాకర్, చంద్రయ్య మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చాగలమర్రి మండల హెడ్ కోటర్ లో నూతన గ్రంథాలయం ప్రారంభించిన

- ఆళ్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు భూమా అఖిలప్రియ
- కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర



**తుగ్గలి మే 14 (వార్తాపత్రిక):-** ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండల హెడ్ కోటర్ లో గురువారం రోజు నూతన గ్రంథాల యమును ప్రారంభించిన ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గం శాసన సభ్యులు భూమా అఖిలప్రియ ప్రారంభించారు వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందిస్తాయన్నారు. గ్రంథాలయాల్లోని పుస్తకాలు చదివి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు ఉద్యోగాలు పొందామన్నారు విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను అందరూ ఉపయోగించుకొని లబ్ధి పొందాలని ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# రైతులందరూ అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై చల్ల రాజు

**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి మే 14**
మండలంలోని రైతులు అందరూ వారి యొక్క వారి పొలాలను కోసి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లలో ఎండబెట్టడం జరుగుతుంది ఈ క్రమంలో గత వారం రోజుల నుండి వాతావరణంలోని మార్పులు సంభవించి రైతులకి భయభ్రాంతులను కలిగిస్తున్నాయి కాబట్టి రైతులందరూ అప్రమత్తంగా ఉండవలెను వారి యొక్క వరి ధాన్యానికి సరిపడా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోగలరు అదేవిధంగా తేమశాతం చూసుకొని వెంబటే మిల్లులోకి తరలించవలెను ఈ క్రమంలో దళారులను నమ్మి మీ యొక్క వరి ధాన్యాన్ని అప్పగించకూడదు నమ్మకమైన ఐకెపి సెంటర్లు గానీ పిఎసిఎస్ సెంటర్లు గానీ వారి ధాన్యాన్ని అప్పగించగలరు ఈ క్రమంలో లారీల కొరత ఉందని మా నోటీసులోకి రావడం వల్ల ములుగు జిల్లా లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ తో మాట్లాడటం జరిగింది వెంకటాపూర్ మండలంలో అత్యధిక మంది రైతులు ఉన్నందున పంట దిగుబడి కూడా అదే విధంగా తీయడం జరిగింది . కావున రైతులకు ఇబ్బంది జరగకుండా అన్ని మండలాలతో పోలిస్తే ఈ మండలానికి ఎక్కువ సంఖ్యలో లారీలను కేటాయించవలసిందిగా కోరడం జరిగింది అసోసియేషన్ ప్రెసిడెంట్ కూడా మన యొక్క రిక్వెస్ట్ మేరకు సానుకూలంగా స్పందించడం జరిగింది . కాబట్టి రైతు సోదరులందరూ కూడా ఇట్టి విషయాలను గమనించి మీరు ఎంతో శ్రమించి పండించినటువంటి వంటని నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వెంకటాపూర్ పోలీసు వారి విజ్ఞప్తి

# గౌడ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్**
**జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్.**
**ఇంచర్ల సర్పంచ్ ముసిని పల్లి కుమార్ గౌడ్**
**కల్లు గీత కార్మిక సంఘం గౌడ ఉద్యోగుల ఐక్య వేదిక జిల్లాకమిటీ ల ఆధ్వర్యంలో**
**టెన్త్ ఇంటర్ మెరిట్ విద్యార్థులకు ఆత్మీయ సన్మానం**







**ములుగు జిల్లా ప్రతినిధి మే 13** ములుగు జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ హాలులో జిల్లా వ్యాప్తంగా టెన్త్ ఇంటర్లో మెరిట్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాజీ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ లు ముఖ్య అతిధిగా హాజరు అయి మాట్లాడుతూ గౌడ విద్యార్థు లు ఇష్టపడి చదివి పై స్థాయిలో స్థిరపడాలని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని వారు అన్నారు. గత నాలుగు సంవత్సరాలు గా కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెరిట్ సాధించి నవిద్యార్థులను సన్మానం చేస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని వారన్నారు. సమాజంలో చదువు ఒకటే గుర్తింపు ఇస్తుందని దోచుకోలేని ఆస్తి అంటే ఒక చదివేనని అన్నారు. ఇష్టపడి చదువుకొని పుట్టిన ఊరు పేరు నిలబెట్టాలని వారు అన్నారు. ఈ సందర్భంగా 40 మంది మెరిట్ విద్యార్థులకు మెమెంటోస్ ఇచ్చి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. భవిష్యత్ స్ఫూర్తి తో కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వసతి గృహధికారి పొన్నం మానస గౌడ్ ఫారెస్ట్ సూపరింటెండెంట్ గడ్డం శ్రీధరగౌడ్ బొంబోతుల విజయ్ కుమార్ గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ గుండె బోయిన శ్రీనివాస్ గౌడ్ నవీన్ గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కందుల బాబు గౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్ దుంపిల్ల గూడెం ఉప సర్పంచ్ బండి శేఖర్ గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు పులి నర్సింగం గౌడ్ ముత్యాల రవీందర్ గౌడ్ తాటి సత్యం తో పాటు 40 మంది విద్యార్థులు వారి పేరెంట్స్ మొత్తం 60 మంది పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తాం

**ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన.**
**ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరైన 10 గ్రామాల ప్రజలు.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి దనసరి అనసూయ సీతక్క.**









**ములుగు జిల్లా ప్రతినిధి మే 14:** ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్య దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని,గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికి స్థానిక గ్రామాలకే జిల్లా యంత్రాంగం కదిలి వస్తుందని, ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, కన్నాయి గూడెం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో 10 గ్రామాల ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయం మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో తుపాకులగూడెం, లక్ష్మీపురం, రాజన్నపేట గ్రామాల ప్రజల నుంచి, ముప్పనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముప్పనపల్లి, బుట్టాయిగూడెం, ఐలాపురం, చింతగూడెం, సర్వాయి, కంతనపల్లి, ఏటూరు గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షల అంచనా విలువతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, సి ఆర్ ఆర్ - ప్లెయిన్ నిధులతో 60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్స్ లను, ముప్పనపల్లి గ్రామంలో బోరే గూడెం నుండి ఎస్టి కాలనీ వరకు ఎస్ టి ఎస్ డి ఎఫ్ 145.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు, సి ఆర్ ఆర్ - ప్లెయిన్ నిధులతో 115.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, డ్రెయిన్స్ లను మంత్రి అనసూయ సీతక్క,ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి ప్రారంభించి, నూతన అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను వారి చెంతనే పరిష్కరించాలనే లక్ష్యంతో కన్నాయిగూడెం మండలంలో రెండు ప్రధాన కేంద్రాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ముప్పనపల్లి, దేవాదుల లక్ష్మీపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా 10 గ్రామాల సర్పంచ్ లు ఆయా గ్రామాలకు కావలసిన అభివృద్ధి పనులు స్థానిక సమస్యలను వివరించడం జరిగిందని, గ్రామస్తుల నుంచి నేరుగా వారి సమస్యలను తెలుసుకుంటూ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం జిల్లా కేంద్రానికి దూరంగా, వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కన్నాయిగూడెం మండల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బంది లేకుండా అధికారులే నేరుగా గ్రామాలకు తరలివచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.స్థానిక సర్పంచులు, ప్రజల నుంచి నేరుగా గ్రీవెన్స్ స్వీకరించి, సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించడం జరుగుతుందని, ఇతర సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు ఉన్న సమస్యలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోడెద్దుల వలె కలిసి పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి మనన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి.,సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, యంపిడిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

**జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు.**







**ములుగు జిల్లా ప్రతినిధి మే 14:** జిల్లాలో అధిక వర్షపాతం వల్ల సంభవించే వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ బోర్థడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఫారెస్ట్ అధికారి వికాస్ మీనా తో కలిసి వరదల నిర్వహణకు నిర్వహించనున్న టేబుల్ టాప్ ఎక్సర్సైజ్, మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాలపై కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు గదిలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంభవించే వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టవలసిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలు,సమన్వయ విధానాలపై విస్తృతంగా సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.15-05-2026 తేదీ శుక్రవారం రోజున నిర్వహించనున్న టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్ 18-05-2026 తేదీన సోమవారం రోజున నిర్వహించనున్న మాక్ ఎక్సర్‌సైజ్ కార్యక్రమాలకు వివేకానంద కాలనీ, కృష్ణన్ కాలనీ, పల్సాబ్‌పల్లి, ములుగు ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని,వరదల సమయంలో చేపట్టవలసిన ఎవాక్యుయేషన్ చర్యలు, సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానం,అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ప్రొఫెసర్, మాజీ ఎంపీ సీతారాం నాయక్.



**ములుగు జిల్లా ప్రతినిధి మే 14** ములుగు జిల్లాలో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి, అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి అటు మొక్కజొన్నలు, వరి ధాన్యానికి అధిక సంఖ్యలో కటింగ్ చేపడుతున్న దళారులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ ప్రొఫెసర్, సీతారాం నాయక్ జిల్లా కలెక్టర్ బోర్థ డే హేమంత్ సహదేవరావుకు తెలిపారు.అటు రాష్ట్రం లో ఇటు దేశంలో నరేంద్ర మోడీ 10 వాక్యాలపై తెలియపరిచిన . ఈ దేశంలో కానీ రాష్ట్రంలో కానీ పొల్యూషన్ తగ్గించడం కోసమే ఇంధనం అదనంగా వాడకూడదని తెలియపరిచారు.అలాగే ముడిచారుకులు ఎక్కువ రేట్లు పెట్టి బంగారం నగలు కొనుగోలు చేసి ఇబ్బందులు పడద్దని ప్రజలకు తెలిపారు. ఒక తండ్రి లాగా ప్రజలను చూసుకునే బాధ్యత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలు తెలిపారు. ఈ దేశ ప్రజలు ఎవరు ఎవరు నష్టపోవద్దని వారు ఈ వాగ్దానాలను చేపట్టారు. కావాలనే బిజెపి పార్టీపై అనుచిత వ్యాఖ్యలు, రాజకీయంగా దెబ్బతియాలి కొంత మంది రాజకీయ పక్షంగా కొన్ని విమర్శలు చేస్తున్నారు. ఎవరు ఎన్ని రాజకీయ కొనములో మాట్లాడిన ఎన్ని ఇబ్బందులు పాలు చేసిన వచ్చేదిమా బీజేపీ పార్టీ అని తెలిపారు.బిజెపి పార్టీపై బిజెపి నాయకులపై రాజకీయ కొనములో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేస్తాం గతంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది మూడోసారి బిజెపి పార్టీ అధికారంలోకి వస్తది అని మాజీ ఎంపీ సీతారాం నాయక్ తెలిపారు.

# బండి భగీరథ్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ మధ్యంతర బెయిల్‌పై తీర్పు



**హైదరాబాద్ :**బండి భగీరథ్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. మధ్యంతర బెయిల్‌పై తీర్పు వెలువరిస్తామని ప్రకటించింది. ముందస్తు బెయిల్‌పై వచ్చేవారం విచారిస్తామని వెల్లడించింది. అనంతరం విచారణను ఇవాళ వాయిదా వేసింది. ఇవాళ బండి బగీరథ్ తరపు న్యాయవాది తమ వాదనలు వినిపించారు. 2021లో డ్రైవింగ్‌లో బాధితురాలు పట్టుబడినప్పుడు పోలీసుల ఛార్జ్‌షీట్‌లో వయస్సు 15 ఏళ్లుగా ఉందన్నారు. తాజాగా పోక్సో కేసులో బాధి తురాలి వయసు విషయంలో స్పష్టత లేదన్నారు. ఒక్కో ధ్రువపత్రంలో ఒక్కో రకమైన జన్మతేదీ ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఛార్జ్‌షీట్, పాన్‌కార్డులో జన్మతేదీలు ఒక్కోలా ఎందుకున్నాయని హైకోర్టు ప్రశ్నించింది. ఈ సందర్భంగా బాధితురాలి బర్త్? సర్టిఫికెట్లను పరిశీలించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది.లాయర్ సంయమనంతో వ్యవహరించాలి : బండి భగీరథ్‌ను క్రిమినల్ అని బాధితురాలి తరఫు న్యాయవాది సంబోధించడంతో పిటిషనరల్ తరఫు లాయర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య వాగ్వాదంతో జడ్జి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నేరనిరూపణ అయ్యేంతవరకు నేరస్తుడు అనకూడదని హైకోర్టు పేర్కొంది. లాయర్లకు సంయమనం లేకపోతే పిటిషన్?ను మరో బెంచ్‌కు మార్చుకోవచ్చని సూచించింది. ఇరువైపులా న్యాయవాదులు సంయమనంతో వ్యవహరించాలని ఆదేశించింది.తప్పుడు ఆరోపణలతో కేసులు నమోదు చేశారు : పిటిషనర్‌కు అన్ని కేసుల్లా కాకుండా ప్రత్యేకంగా బెయిల్ ఎందుకు అడుగుతున్నారని విచారణ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరపు న్యాయవాది బదులిస్తూ బండి భగీరథ్ ఎలాంటి ప్రత్యేక హోదాలో బెయిల్? పిటిషన్ దాఖలు చేయలేదన్నారు. 15-18 ఏళ్ల బాలిక బాధితురాలుగా ఉంటే బెయిల్ ఇవ్వొచ్చని తీర్పులు ఉన్నాయని వాదనలు వినిపించారు. భగీరథ్‌పై తప్పుడు ఆరోపణలతో కేసులు నమోదు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. బాధితురాలి తల్లి ఫిర్యాదులో 4 సంఘటనలను పేర్కొన్నారని, వాటి కంటే ముందు, తర్వాత కూడా ఫోన్లలో మాట్లాడుకున్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. గంటల తరబడి పిటిషనర్, బాధితురాలు ఫోన్లలో మాట్లాడుకున్నారని వివరించారు. మొదట ఎఫ్ఐఆర్‌లో నిందితుడిపై 7 ఏళ్ల కంటే తక్కువ శిక్ష పడే సెక్షన్లు నమోదు చేశారా అని హైకోర్టు ప్రశ్నించింది. ఈనెల 8న బాధితురాలి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశామని హైకోర్టుకు పీపీ తెలిపారు. కేసు నమోదైన మరుసటి రోజు బాధితురాలి వాంగ్మూలం తర్వాత దర్యాప్తు అధికారి సెక్షన్లు మార్చారని వివరించారు. ఘటన జరిగిందని చెబుతున్న నాలుగున్నర నెలల తర్వాత పీఎస్‌లో ఫిర్యాదు చేశారని భగీరథ్ లాయర్ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు మధ్యంతర బెయిల్‌పై తీర్పు వెలువరిస్తామని పేర్కొంది. ముందస్తు బెయిల్‌పై వచ్చేవారం విచారిస్తామని వెల్లడించింది.

# కేటీఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషనర్ కీలక భేటీ.. పెట్టుబడులపై చర్చ



**హైదరాబాద్, మే14 :** మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని ) భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు పరిశ్ర మలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం




**హైదరాబాద్, మే 14:** సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టారు. 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్లను మహిళలు నడపనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్ల నిర్వహణ కోసం మహిళలకు అవకాశం కల్పించారు. ఇప్పటికే 13 మంది మహిళా ఉద్యోగులు.. భారీ వాహనాల డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేశారు. సిరిసిల్లలోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ ద్వారా మహిళలకు ఉచితంగా ఈ శిక్షణ అందించారు. త్వరలో విడుదల కానున్న డంపర్ ఆపరేటర్ పోస్టుల్లో మహిళలకు అవకాశం ఇవ్వనున్నారు. పురుషులకు మాత్రమే పరిమితమైన ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇప్పటికే బెల్లంపల్లి ఖైరిగూడ గనిలో మహిళలతోనే బ్లాస్టింగ్ విభాగం నిర్వహణ చేపట్టారు. సింగరేణిలో తొలి మహిళా రెస్క్యూ జట్టును అధికారులు ఏర్పాటు చేశారు.

# పీఎంజే జువెల్లరీ దోపిడీ కేసు : జైలు నుంచే ఆపరేట్ - నిందితుల ముఠా చాలా ఫేమస్



**కరీంనగర్:**రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కరీంనగర్‌లోని పీఎమ్‌జే జువెల్లరీ దుకాణం దోపిడీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు సీపీ గౌస్? ఆలం వెల్లడించారు. (ఈ చోరీ కేసు ఒక రకంగా చెప్పాలంటే ఖాకీ సినిమాను పోల్చి చూస్తే చాలా సరిగ్గా కనెక్ట్? అవుతుంది.) ఈ ఘటనలో మొత్తం 161 తులాల బంగారం (112 క్యారెట్ల వజ్రాభరణాలు) చోరీ చేశారని తెలిపారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.ప్రధాన నిందితుడిగా సుబోధ్ సింగ్ : బంగారం వ్యాపారితో పాటు నిందితులను అరెస్టు చేశామని సీపీ వివరించారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందుకు యత్నించినట్లు తెలిపారు. ఈ దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ అనే వ్యక్తిని ఈ గ్యాంగ్‌కి మాస్టర్ మైండ్‌గా గుర్తించామన్నారు. కరీంనగర్‌లో దోపిడీ చేయడానికి రెండు నెలల క్రితమే 4 ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి దోపిడీ చేసినట్లు తెలిపారు.తెలంగాణలో ఇలాంటి చోరీ మొదటిసారి : బిహార్, బెంగాల్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్, అతని ముఠా పలు రకాల చోరీలు చేసిందన్న సీపీ, తెలంగాణలో ఇలాంటి దోపిడీ జరగడం ఇదే మొదటిసారి అని తెలిపారు. నిందితులు కరీంనగర్?కు సమీపంలోని ధర్మపురిలో ఆశ్రయం పొందారని, ఇప్పటి వరకు వారి నుంచి రూ.51 వేలు, 2 మొబైళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం తమ పోలీసు బృందాలు గాలిస్తున్నాయని, ఈ చోరీలో మొత్తం 13 మంది నిందితులు పాల్గొన్నట్లు చెప్పారు. వారు ధర్మపురి వద్ద వాహనాలు వదిలి 3 బృందాలుగా విడిపోయి పారిపోయారని వెల్లడించారు.“ విచారణలో తెలిసింది ఏంటంటే నిందితులకు ఎవరో సాయం అందించారు. దీని కారణంగానే వారు రాష్ట్రం దాటి పారిపో యారు. ఇందులో ప్రధాన నిందితుడు రఘునా థ్ కర్మాకర్‌గా (పశ్చిమబంగాల్ రాష్ట్రం) గుర్తిం చాం. రఘునాథ్ ఈ చోరీ ముఠాకు లీడర్. అతన్నీ అరెస్టు చేశాం. ఇది చాలా పెద్ద ప్రొపె షనల్ గ్యాంగ్. ఇది ఒక క్రిమినల్ ఎంటర్‌ప్రైజ్ లాంటిది. ఈ గ్యాంగ్?కు మరో మాస్టర్ మైండ్ సుబోధ్ సింగ్(బి హార్). సుబోధ్ సింగ్ ప్రస్తుతం జైల్లో ఉన్నాడు. ఇతని సూపర్‌విజన్‌లో ఈ ప్లాన్ చేశారు. సుబోధ్? సింగ్? ముఠా గురించి గూగుల్‌లో వెతికితే మీకు తెలిసిపోతుంది. వీరు అంత ఫేమస్. ఇప్పటి వరకు నిందితుల నుంచి రూ.51 వేలు, 2 మొబైల్ ఫోన్లు, 2 సిమ్? కార్డులు, నకిలీ ఆధార్ కార్డ్సను సీజ్ చేశాం. ఇంతకు ముందే ధర్మపురిలో ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నాం. నిందితుల కోసం వేరు వేరు రాష్ట్రాలో మా టీమ్స్ వెతుకుతున్నాయి

# ఒకే ప్రయాణం రోజుకో ఛార్జీ ఆర్టీసీ టికెట్ ధరలతో గందరగోళం



**హైదరాబాద్ :**నగరంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల వల్ల ప్రయాణికుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. బస్సు ఛార్జీలు స్థిరంగా ఉండటం లేదు. ఒకరోజు ఒకలా, మరో రోజు మరోలా ఛార్జీలు వసూలు చేయడం ద్వారా ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.గచ్చిబౌలి నుంచి ఆర్సీపురం వెళ్తున్న ఒక వ్యక్తికి గందరగోళ పరిస్థితి ఎదురైంది. ముందురోజు టికెట్ ధర రూ.45 ఉండగా, మరుసటి రోజు అదే ప్రయాణానికి రూ.50 వసూలు చేశారు. దీంతో ఆ వ్యక్తి అయోమయానికి గురయ్యాడు. మరో వ్యక్తి సికింద్రాబాద్ నుంచి మల్కాజ్‌గిరి వెళ్తున్నాడు. ముందురోజు రూ.25 తీసుకున్నారు. తర్వాత రోజు రూ.35 తీసుకున్నారు. ఒక ఫేర్ స్టేజీ నుంచి మరో ఫేర్ స్టేజీ మధ్యలో ఉండే రిక్వెస్ట్ స్టాప్‌లకు అంతే ఛార్జీలుంటున్నాయి. కొందరు కండక్టర్లు స్టేజీలు మార్చి టికెట్‌లు ఎక్కువ ధరకు ఇస్తున్నారంటూ కూడా ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రయాణం చాలా దూరంగా ఉంటే ఛార్జీలకు సంబంధం లేకుండా టికెట్?లు తీసుకోవాల్సి వస్తుందని ఆరోపణలు ఉన్నాయి.మెట్రోలో టికెట్ ధరలు ఇలా : రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి హైదర్‌గూడ 14 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు రూ.40 ఛార్జీ వసూలు చేస్తారు. మైండ్‌స్పేస్ నుంచి మెహిదీపట్నం దూరం 10 కి.మీ. ఉంది. ఇక్కడ కూడా టికెట్ ధర రూ.40. గ్రేటర్ హైదరాబాద్‌పరిధిలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో గత సంవత్సరం అక్టోబరు మొదటి వారంలో టికెట్ ధరను పెంచారు. మొదటి మూడు స్టేజీలకు రూ.5, నాలుగో స్టేజీ నుంచి చివరి దాకా రూ.10 పెంచినట్టు ఆర్టీసీ ప్రకటించింది. పెంచిన ఛార్జీలతో సిటీ ఆర్డినరీ, ఈ - సిటీ ఆర్డినరీ (ఎలక్ట్రిక్) బస్సుల్లో ఛార్జీలు సుమా రుగా సమానంగానే ఉన్నాయి. మెట్రో ఎక్స్‌ప్రె స్, ఈ - మెట్రో ఎక్స్?ప్రెస్?, మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ బస్సుల్లో ఛార్జీల్లో కొంచెం తేడాలున్నాయని ఆర్టీసీ తెలిపింది. ఎలక్ట్రిక్ మెట్రో ఏసీ సర్వీసుల్లో టికెట్ రేట్లు : ఎలక్ట్రిక్ మెట్రో ఏసీ సర్వీసుల్లో టికెట్ రేట్లను మార్చిలో తగ్గించారు. ఈ టికెట్ తగ్గింపు ధరలు మే నెల వరకు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్ లాంటి నగరంలో ప్రస్తుతం 275 మెట్రో డీలక్స్ బస్సులు 255 ట్రిప్పులు, 90 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు 731 ట్రిప్పులు తిరుగు తాయి. వీటిలో 60 శాతానికి పైగా ఆక్యుపెన్సీ లేదు. ఇప్పుడున్న ధరలను సవరించాలని ఆర్టీసీ నిర్ణయించింది. మెట్రో డీలక్స్? బస్సులో గతంలో నాలుగు కిలోమీటర్ల ప్రయాణానికి రూ.30 టికెట్ ఉండేది. దాన్ని రూ.25కు తగ్గించారు. ఇంక ఈ - మెట్రో ఏసీ సర్వీసులో రూ.35 ఉంటే దాన్ని ఇపుడు రూ.25 తగ్గించారు.డిజిటల్ పే చేసేటపుడు సమస్యలు : గ్రేటర్ హైదరాబాద్‌లో ఆర్టీసీ బస్సుల్లో ఇంటెలిజెంట్ టికెటింగ్ మెషీన్లు (ఐ-టిమ్?) ప్రవేశపెట్టి సంవత్సరం అవుతుంది. అయినప్పటికీ టెక్నికల్ సమస్యలు ఎదురవ ుతున్నాయి. ఆర్టీసీ బస్సులో టికెట్ కోసం యూ పీఐ చేసేటపుడు దాదాపుగా 30 నుంచి 40 సెకన్ల టైం పడుతోంది. దీంతో ప్రయాణికులకు ఐ - టిమ్? ప్రక్రియ చాలా ఇబ్బంది పెడుతు ంది. అందువల్ల బస్సులో టికెట్ తీసుకోవడం కోసం ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వస్తోంది. ఈ సమస్యలతో డిజిటల్ సంఖ్య ఇంకా ఆశించిన స్థాయిలో పెరగట్లేదు.

# వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి



**నిర్మల్, మే 14 :** వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బీజేపీ శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి (విమర్శించారు. పంటల కొనుగోళ్లు చేయకపోవడంతో ప్రతిరోజూ రైతులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు కనీసం 40శాతం కూడా పంటల కొనుగోళ్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈరోజు (గురువారం) నిర్మల్ జిల్లాలో రైతు ధర్నాలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పంట కొనుగోళ్లలో జాప్యంతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అకాల వర్షాలతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలకు.. వాస్తవ పరిస్థితికి పొంతన లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నీసంచులను కూడా సరఫరా చేయలేని దీనావస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని పూర్తి మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ, తరుగు పేరిట రైతులను దగా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి కోరారు.

# విద్యాప్రమాణాలు పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం లక్ష్యం




**ఇంద్రవెల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో ) విద్యా ప్రమాణాలను పెంచి బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట’ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది పదవ తరగతి ఫలితాల్లో ఇంద్రవెల్లి పాఠశాల విద్యార్థులు చూపిన ప్రతిభపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 271 మంది విద్యార్థులకు గాను 270 మంది ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ ఘనత సాధించిన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.ప్రస్తుతం ఉన్న 64 శాతం హాజరును ఈ విద్యా సంవత్సరం మొదటి వారం నుంచే కనీసం 75 శాతానికి పెంచాలని ఉపాధ్యాయులను, స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు. ఎండలు, వర్షాలు వంటి కారణాలతో విద్యార్థులు బడికి దూరం కాకూడదని, ప్రతి రోజూ విద్యార్థులు బడికి వచ్చేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆంగ్ల భాషా ప్రావీణ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో జీవన్ రెడ్డి, సర్పంచ్ రాథోడ్ మోహన్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే మహిళలూ జాగ్రత్త - ఆకర్షణీయమైన ఆఫర్లు చూసి ఆ లింక్‌లు క్లిక్ చేయకండి



**హైదరాబాద్ :**గతంలో దొంగలు ఇళ్లలోకి చొరబడి నగదు, నగలు దొంగిలించేవారు. ఈ కొనసాగుతున్నప్పటికీ, ఆధునిక యుగం ఒక కొత్త రకం నేరాన్ని తీసుకువ చ్చింది. అదే హై-టెక్ దొంగతనం. నేరగాళ్లు ఇప్పుడు సాంకేతికతను ఉపయోగించుకుని నిమిషాల వ్యవధిలో బాధితులను మోసగిస్తు న్నారు. కేవలం సెకన్ల వ్యవధిలో వారి ఆస్తులను దోచుకుంటున్నారు. ఆధునిక సాంకేతికత పుణ్యమా అని ప్రజలను మోసం చేయడం గతంలో కంటే చాలా సులభమైంది.మోసగాళ్లు బాధితుల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేయడానికి ఆన్‌లైన్‌లో ట్రిక్?లు వాడుతున్నారు. ఈ ప్రమాదాల గురించి తగినంత అవగాహన లేకపోవడం వల్ల ముఖ్యంగా మహిళలు, పిల్లలు తరచుగా సైబర్ నేరాల బారిన పడుతున్నారు. ఇలాంటి నేరాలకు బాధితులైనప్పటికీ, కొందరు వ్యక్తులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడానికి సంకోచిస్తున్నారు. ఈ విషయంలో ప్రజలు అత్యంత జాగ్రత్త వహించాలని అధికారులు కోరుతున్నారు.కనురెప్పపాటులో మాయం : ఇటీవల నిజామాబాద్‌లో అవుట్‌సోర్స్ లెక్చరర్ ఆన్‌లైన్ షాపింగ్ లావాదేవీ ముసుగులో జరిగిన మోసంలో రూ.45,000 కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించి ఫోర్త్ టౌన్ స్టేషన్ పోలీసులు సైబర్ క్రైమ్ చట్టాల కింద కేసు నమోదు చేశారు. వేగంగా స్పందించి, నేరస్థుల బ్యాంకు ఖాతాలో రూ.30,000ను స్తంభింపజేశారు.మరో ఘటనలో తన తండ్రి మొబైల్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతున్న బాలుడికి నేరస్థులు ఏపీకే ఫైళ్లను పంపారు. ఆ తర్వాత వారు బ్యాంకు ఖాతా నుంచి రూ.10,000ను కాజేశారు. మరుసటి రోజు ఈ దొంగతనం గురించి తెలుసుకున్న తండ్రి దిగ్భ్రాంతికి గురయ్యాడు.వేసవిలో పెరుగుదల : ప్రస్తుతం పాఠశాలలకు వేసవి సెలవులు ఉండటంతో పిల్లలు వివిధ రకాల ఆన్‌లైన్ గేమ్‌లు ఆడటానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. అదేవిధంగా మహిళలు తమ ఆన్‌లైన్ షాపింగ్ అవసరాల కోసం అనేక రకాల మొబైల్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. సైబర్ నేరగాళ్లు ప్రధానంగా వీరినే లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తున్నారని గణాంకాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో నమోదైన సైబర్ మోసాల కేసుల్లో బాధితులుగా మహిళలే ఉన్నారు. మోసగాళ్లు బాధితులను ఆకర్షించడానికి ఆన్‌లైన్ షాపింగ్‌ను ఎరగా వాడుతున్నారు. వారు వ్యక్తులను మోసగించి, వారికి తెలియకుండా ఏపీకే ఫైళ్లను తెరిచేలా లేదా లింక్‌లపై క్లిక్ చేసేలా చేస్తున్నారు.ఇంట్లో ఉంటూ తరచూ ఫోన్ చూస్తున్న చిన్న పిల్లలను నియంత్రించాలి. వారి దృష్టి ఫోన్‌పైన కాకుండా బయట ఆడుకునే ఆటలపై ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. ఆన్‌లైన్ గేమ్‌లు ఆడే సమయంలో సైబర్ నేరగాళ్లు ఫోన్‌కు ఫైల్స్, లింక్‌లు పంపిస్తుంటారు. అప్పుడు తెలిసీతెలియక వాటిని తెరుస్తారు.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు.. వారానికి ఒకరోజు నో వెహికల్ ఫ్రైడేగా పాటించాలని సూచన



**అమరావతి :** ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో భేటీ అయిన మంత్రివర్గంలో ప్రధానంగా ప్రధాని మోదీ పొదుపు చర్యలపై చర్చించారు. దేశ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు వాహనాల శ్రేణిని, వాహనాల వాడకాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి కోరారని మంత్రి పార్థసారథి వెల్లడించారు.రాష్ట్రంలో సైకిళ్ల వాడకాన్ని పెంచాలని, లేదా పాదయాత్రగా సమీప ప్రాంతాలకు వెళ్లాలని, వారానికి ఒకరోజు నో వెహికల్ ఫ్రై డే ను పాటించాలని , ఈవీ వాహనాలను వాడేవారిని ప్రోత్సహించాలని సమావేశంలో చర్చ జరిగిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రం హోంపై సాధ్యాలను పరిశీలించాలని సీఎం సూచించారని వెల్లడించారు.మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజారవాణాను ప్రోత్సహించాలని, విదేశీ పర్యటనలను తగ్గించుకోవాలని సూచించారని ఆయన తెలిపారు. దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 40కు పైగా అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర ంలో డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు కేబినెట్ అనుమతించింది.

## సమయపాలన పాటించరా కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం



**అమరావతి :** సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సకాలంలో రాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి రాని అధికారుల నుంచి వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సీఎస్?ను ఆదేశించారు. ఇంధన పొదుపుపై చర్చించేందుకు అధికారులు గైర్హాజరు కావడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు.సమావేశానికి కార్యదర్శులు సకాలంలో హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో అజెండా అంశాలు ముగిసిన అనంతరం తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు.' సమాచారం ఇవ్వలేదా' అంటూ ప్రశ్న: ఇంధన పొదుపుపై చర్చించేందుకు మొదటి అజెండాగా పెట్టాలని గత రాత్రే సీఎం సీఎస్ కె. విజయానంద్‌కు స్పష్టం చేశారు. అయితే సంబంధిత అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంతో సీఎం అసహనం వ్యక్తం చేశారు. అధికారులు లేకపోవడంతో వారికి 'సమాచారం సరిగ్గా ఇవ్వలేదా?' అని విజయానంద్‌ను ప్రశ్నించారు. ఇచ్చానని విజయానంద్ బదులిచ్చారు.వివరణ తీసుకుని చర్యలు: సమయపాలన పాటించని అధికారుల తీరుపై సీఎం మండిపడ్డారు. సమయానికి రాని అధికారుల నుంచి వెంటనే వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై జరిగే సమావేశాల వ్యవహరించవద్దని హెచ్చరించారు.

## వారానికి ఒకరోజు నో వెహికల్ డే – ప్రధాని పొదుపు చర్యలపై కేబినెట్ భేటీలో కీలక చర్చ



**అమరావతి :** ప్రధాని మోదీ పొదుపు చర్యల పిలుపుపై ఈ రోజు సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్య క్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రత్యే కంగా చర్చించారు. దాదాపు నాలుగు గంటలు జరిగిన ఈ సమావేశంలో 40కిపైగా అజెండా అంశాలపై చర్చించారు. ఇప్పటికే తమ కాన్వా య్ వాహనాలు తగ్గించాలని భద్రత సిబ్బందికి ఇప్పటికే చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్? సహా మంత్రులు ఆదేశాలు ఇవ్వగా అధికారులు, ఆ దిశగా చర్యలు తీసుకుని కాన్వాయ్?ని తగ్గించారు. అలానే కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని ఇతర మార్గాలు చూడాలని ఇంక ప్రజలు బంగారం కొనుగోళ్లు తగ్గించాలని సీఎం సూచించారు.రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం కల్పించే కీలక అంశంపై చర్చించారు. భారీ పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధి, శుద్ధ ఇంధన ప్రాజెక్టులు, మౌలిక వసతుల విస్తరణపై మంత్రివర్గం కీలక నిర్ణయాం తీసుకుంది. డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో దాదాపు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.కీలక ప్రాజెక్టులకు కేబినెట్ పచ్చజెండా: తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిళ్ల తయారీ యూనిట్, విశాఖలో 1 లక్ష కోట్ల రూపాయలతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు, సత్యసాయి జిల్లాలో 51 వేల కోట్ల రూపాయలతో సోలార్ పవర్ ప్లాంట్, కడపలో 12 వేల కోట్ల రూపాయలతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ వంటి కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు మంత్రివర్గం పచ్చజెండా ఉంపింది. 39 వేల ఉద్యోగాల కల్పనకు సంబంధించిన కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గ్రీన్? సిగ్నల్ ఇచ్చింది. పీపీపీ మోడల్‌లో కర్నూలు విమానాశ్రయం అభివృద్ధి ప్రతిపాదనలపై చర్చించారు. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపైనా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.ఎంఎస్?ఎంఈలకు నిధుల సౌలభ్యం కల్పించేందుకు ప్రత్యేక ఎక్స్ఛేంజ్ ఏర్పాటు ప్రతిపాదనపై కేబినెట్ చర్చించింది. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టుల భర్తీ, అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందం నియామకం వంటి అంశాలపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సాగునీటి కాలువల విస్తరణ, రహదారులు, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించింది. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్, బయోగ్యాస్ యూనిట్ల ఏర్పా టుకు మంత్రివర్గం అనుమతులు ఇచ్చింది. శుద్ధ ఇంధన రంగంలో రాష్ట్రాన్ని ముందంజలో నిలబెట్టేలా చర్యలు తీసుకోనుంది.కృతజ్ఞత చాటే సమయం వచ్చింది: నాదేశం - నా బాధ్యత పేరుతో పొదుపుపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రివర్గంలో సీఎం చంద్రబాబు నిర్ణయించారు. మంత్రులు విదేశీ సూచించారు. వర్చువల్ విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా పర్యటనలలోనూ మంత్రులు కాస్ట్ కటింగ్ పాటించాలని ఆదేశి ంచారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల టెంపరే చర్‌ను 24 నుంచి 26 మధ్య నడపాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని సూచించారు. దేశాన్ని కాపాడేందు కు పొదుపు చర్యలు పెద్ద ఎత్తున పాటిద్దామని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించే ప్రక్రియ మన దగ్గర నుంచే ప్రారంభిద్దామన్నారు. దేశం మనకెంతో ఇచ్చిందని ఆ కృతజ్ఞత చాటే సమయంగా ప్రస్తుత పరిస్థితిని చూడాలని వ్యాఖ్యానించారు. చర్యలు ఒక్కసారిగా ప్రజల్ని భయపెట్టేవిధంగా కాకుండా దశల వారీగా చేపడదామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పవన్ సూచనలకు చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ప్రతీ నిర్ణయానికి 48గంటల ముందు ప్రజల్ని సన్నద్ధం చేసి సమయం తీసుకుని ప్రకటన చేద్దామని సీఎం అన్నారు. తమ తమ శాఖల పరిధిలో పొదుపు చర్యలు, వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాలపై అధ్యయనం చేసి కార్యాచరణ రూపొందించాల ని కార్యదర్శులకు ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ డెవలప్?మెంట్ ప్లాన్ కింద లక్ష కోట్ల ఖర్చు ప్రణాళికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సైకిళ్ల వాడకం పెంచాలి: భేటీ అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ సూర్య ఘర్ కనెక్షన్లు పెంచాలని సీఎం ఆదేశించారని తెలిపారు. కాలుష్యకారక వాహనాలు వీలైనంత తగ్గించాలని సీఎం కోరారని పంటలకు ఎరువులు, రసాయనాల వినియోగం తగ్గించాలని చెప్పారని అన్నారు. సైకిళ్ల వాడకం పెంచాలని, పాదయాత్రగా వెళ్లాలని ఇంక ఈవీ వాహనాలు వాడేవారిని ప్రోత్సహించాలని సీఎం చెప్పినట్లు మంత్రి వెల్లడించారు యూనివర్సిటీలు ఆన్‌లైన్ తరగతులు పెంచాలని ప్రభుత్వ సంస్థల్లోనూ వర్క్ ఫ్రమ్ హోంను పరిశీలించాలని చెప్పినట్లు పార్థసారథి వివరించారు."ఇంధనం విషయంలో తొలుత దేశం గురించి ఆలోచించాలి. పొదుపు చర్యలతో ఆదాయం తగ్గినా భరించేందుకు సిద్ధం. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజారవాణాను ప్రోత్సహించాలి. ప్రజాప్రతినిధులు తమ వాహనాలు తగ్గించుకోవాలి. వారానికి ఒకరోజు నో వెహికల్ డేగా పాటించాలి. ఇంధన వినియోగం తగ్గించుకోవాలని ఆర్టీసీని కోరాం. నేతలు, అధికారులు విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని కోరాం. బంగారం కొనుగోళ్లు తగ్గించాలని సీఎం కోరారు. బంగారం కొనడం తగ్గిస్తే విదేశీమారక ద్రవ్యం పెంచుకోవచ్చు." పార్థసారథి, మంత్రి

## జగన్ హయాంలో ప్రజావ్యతిరేక సంస్కృతి పెరిగింది



**గుంటూరు జిల్లా, మే14 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ప్రజావ్యతిరేక సంస్కృతి పెరిగిందని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ఆగ్రహించారు. (గురువారం) గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మినీ మహానా డు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు.టీడీపీని చంద్రబాబు నిబద్ధతతో నడిపిస్తున్నారు..ఒక వ్యక్తి హృదయ స్పందన నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం అని అభివర్ణించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం టీడీపీ ఏర్పడిందని తెలిపారు. 40 ఏళ్లుగా చంద్రబాబు పార్టీని నిబద్ధతతో నడిపిస్తున్నారని కొనియాడారు. కార్యకర్తలకు నిరంతరం టీడీపీ హైకమాండ్ అందుబాటులో ఉండి వారికి సహాయపడుతోందని చెప్పుకొచ్చారు. పనిచేసే కార్యకర్తలు అందరికీ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా కార్యకర్తలను ఆర్థికంగా స్థిరపడే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా అధికారంలోకి టీడీపీ వస్తే గుంటూరు నగరాన్ని అమెరికా స్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి కార్యకర్తపైన ఉందని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## ఉబర్ సీఈఓతో సమావేశం.. ఎక్స్‌లో వివరాలు తెలియజేసిన మంత్రి లోకేశ్



**అమరావతి, మే 14:** ఏపీలో ప్రముఖ సంస్థల పెట్టుబడులు, ఆయా సంస్థల ప్రతినిధులతో కీలక సమావేశాలకు సంబంధించిన వివరాలను మంత్రి నారా లోకేశ్ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేస్తుంటారు. తాజాగా ఉబర్ గ్లోబల్ లీడర్‌షిప్ టీమ్‌తో సీఎం చంద్రబాబు సమావేశం, చర్చించిన అంశాలను ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఉబర్ సీఈవో దారా ఖోస్రోషాహి() నేతృత్వంలో ప్రత్యేక సమావేశం జరిగిందన్నారు. టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్‌పై విస్తృతంగా చర్చలు జరిపినట్లు చెప్పారు. స్కిల్లింగ్, అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్ భవిష్యత్తుపైనా చర్చించామ న్నారు. భవిష్యత్తు నగర రవాణా విధానాలు, గ్లోబల్ కంపెనీలతో భాగస్వామ్యాల బలోపేతం పై, ఆధునిక మొబిలిటీ సొల్యూషన్స్‌పై ఉబర్ టీమ్‌తో సమీక్ష నిర్వహించినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలపై చర్చలు జరిగాయని మంత్రి లోకేశ్ వెల్లడించారు. గ్లోబల్ లీడర్లతో చర్చలు ఎప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ, ఇన్నోవేషన్ అవకాశాలపై దృష్టి సారించాలంటూ లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్ – 12 టవర్లలో సౌకర్యాలు ఎలా ఉన్నాయంటే



**అమరావతి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోజూ అమరావతి అనే పేరు వినబడుతూనే ఉంది. అభివృద్ధి పనుల్లోనూ వేగం పెరిగింది. దశల వారీగా అక్కడి భవనాల నిర్మాణం పూర్తవుతోంది. అమరావతి కేంద్రంగా పరిపాలన సాగాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రతినిధులకు ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేయాలని భావించింది ప్రభుత్వం. తగ్గట్టుగానే అత్యాధునిక సౌకర్యాలతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్ల నిర్మాణం పూర్తైంది.వర్షాకాల సమావేశాల నాటికి కేటాయింపులు జరిగేలా కసరత్తు ప్రారంభమైంది. ఇవి ఒక్కటే కాదు. ఐఏఎస్ అధికారుల నివాస సముదాయాల నిర్మాణ పనులూ జోరుమీదున్నాయి. మంత్రుల నివాసాల నిర్మాణమూ జరుగుతున్నా ఇవి పూర్తి కావడానికి ఇంకాస్త సమయం పట్టేలా ఉంది. మొత్తంగా చూస్తే అమరావతి కొత్త కళ సంతరించుకుంటోంది. మరి ఈ నిర్మాణాలు ఎలా ఉన్నాయి? ఏ విధంగా ఇళ్లు నిర్మిస్తున్నారు? అనే విశేషాలు వివరంగా చూద్దాం.12 టవర్లలో 288 క్వార్టర్స్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత నిర్ణీత గడువులోగా అమరావతిలో నిర్మాణాల పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకుంది. దానికి తగ్గట్టుగానే పనులు జరుగుతున్నాయి. అమరావతి కేంద్రంగా చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్స్ నిర్మాణం పూర్తై తుదిదశకు చేరుకుంది. వీటిని ఈ నెలలోనే సాధారణ పరిపాలన శాఖకు అప్పగించనున్నా రు. స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, ఆస్పత్రి సౌకర్యాలు, అత్యాధునిక భద్రతా వ్యవస్థలు వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ భవనాలకు సంబంధించిన ఎక్స్‌టీరియర్ పనులు ఇప్పటికే పూర్తి కాగా, ఇంటీరియర్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ భవనాలు అప్పగించే ప్రక్రియ పూర్తయితే, రానున్న అసెంబ్లీ సమావేశాల నాటికి అన్ని పార్టీల నాయకులకు ఇక్కడే వసతి కల్పించనున్నారు. ఫలితంగా ప్రజా ప్రతినిధులు రాజధానిలో అందుబాటులో ఉండి కార్యకలాపాలను నిర్వహించుకోవడానికి వీలవుతుంది. ఈ నివాస ప్రాంతాలను అత్యాధునిక గేటెడ్ కమ్యూనిటీ తరహాలో తీర్చిదిద్దారు. నివాసాలతో పాటు పిల్లల ఆడుకునే స్థలాలు, బాస్కెట్ బాల్ కోర్టులు, వినోద కేంద్రాల వంటి సౌకర్యాలు ఉన్నాయి. భవనాల చుట్టూ ఉన్న రహదారులు, ఫుట్ పాత్‌లు, గ్రీన్ బెల్ట్, గార్డెన్ ఏరియాల అభివృద్ధి పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. వీటితో పాటు తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, గ్యాస్ సరఫరా వంటి కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంది.

## ఉమ్మడి అనంతపురం జిల్లా మీదుగా ప్రత్యేక రైళ్లు



**గుంతకల్లు(అనంతపురం):** ఉమ్మడి అనంతపురం జిల్లా మీదుగా ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. హైదరాబాద్-బెళగావి (వయా గుంతకల్లు) మధ్య వీక్లీ రైలును నడపాలని బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది. బెళగావి-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ (17072) రైలు ఈ నెల 15 నుంచి మొదలవుతుంది. బెళగావిలో శుక్రవారాల్లో మధ్యాహ్నం ఒంట గంటకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకి హైదరాబాద్‌కు చేరుకుంటుంది. దీని తిరుగు ప్రయాణపు రైలు ఈ నెల 21వ తేదీ నుంచి హైదరాబాద్‌లో గురువారాల్లో సాయంత్రం నాలుగున్నరకు బయలుదేరి శుక్రవారం ఉదయం పదిన్నరకు బెళగావికి చేరుకుంటుంది. ఈ రైలు హైదరాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాం దూరు, యాద్గిర్, క్రిష్ణా, రాయచూరు, మం త్రాలయం రోడ్డు, ఆదోని, గుంతకల్లు, బళ్లారి, దరోజి, తోరణగల్లు, హోస్పేట, కొప్పల్, గదగ్, హుబ్లీ, ధార్వాడ, లోండా, ఖానాపూర్ స్టేషన్ల మీదుగా బెళగావికి చేరుతుంది.ప్రత్యేక రైళ్ల రెగ్యులరైజేషన్‌గుంతకల్లు మీదుగా నడిచే రెండు ప్రత్యేక రైళ్లను రెగ్యులరైజ్ చేశారు. బెంగళూరు-బీదర్ ప్రత్యేక రైలును (16559) ఈ నెల 15వ తేదీ నుంచి బైవీక్లీ (శుక్ర, ఆదివారాలు) ఎక్స్‌పటస్రగా రెగ్యులరైజ్ చేశారు. దీని తిరుగు ప్రయాణపు రైలును(16560) ఈ నెల 16వ తేదీ నుంచి శని, సోమవారాల్లో నడిచే బైవీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా మార్చారు. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్డు, , కృష్ణా, యాద్గిర్, వాడి, షాహాబాద్, కలబురగి, హుమ్నాబాద్ స్టేషన్ల మీదుగా వెళుతుంది.బెంగళూరు కంటోన్మెంటు-కలబురగి (16563) ఎక్స్‌పటస్రను ఈ నెల 16 నుంచి వీక్లీ (శనివారాల్లో నడిచే) ఎక్స్‌పట?స్రగా రెగ్యులరైజ్ చేశారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (16554)ను 17వ తేదీ నుంచి ఆదివారాల్లో నడుస్తుంది. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాల యం రోడ్డు, రాయచూరు, క్రిష్ణా, యాద్గిర్, వాడి, షాహాబాద్ స్టేషన్ల మీదుగా వెళుతంది.తాడిపత్రి మీదుగా..తాడిపత్రి మీదుగా తిరుపతి-ఓకా-తిరుపతి మధ్య వీక్లీ రైలు ఈ నెల 14న ప్రారంభిస్తామని రైల్వే అధికారులు తెలిపారు. తిరుపతి-ఓకా వీక్లీ ఎక్స్‌ప్రెస్ (19559) రైలు తిరుపతిలో ఉదయం 8.15 గంటలకు బయలుదేరి, 11.54 గంటలకు తాడిపత్రికి గంటలకు ఓకాకు చేరుకుంటుంది. దీని తిరుగు ప్రయాణపు రైలు (19560) ఓకాలో రాత్రి 11.55 గంటలకు బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 4.13 గంటలకు తాడిపత్రికి, రాత్రి 11.30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

## ఏపీలో కాన్వాయ్‌ను తగ్గించుకున్న సీఎం, మంత్రులు.

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ కు చెందిన సీఎం, మంత్రులు అప్పుడే పొదుపు మంత్రాన్ని అమలు చేస్తున్నారు. ఇటీవల తెలంగాణలో జరిగిన బీజేపీ బహిరంగ సభలో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు చర్యలు పాటించాలని దేశ ప్రజానికానికి పిలుపునిచ్చారు.దీంతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా రాష్ట్రంలో పొదుపు చర్యలను త్వరలో అమలు చేస్తామని ప్రకటించిన మరుసటి రోజే గురువారం నుంచే మంత్రులు తమ తమ కాన్వాయ్‌ను పెద్ద ఎత్తున తగ్గించుకున్నారు. చంద్రబాబు కాన్వాయ్ ) లో మొత్తం 11 వాహనాలకు గాను నాలుగు వాహనాలకే పరిమితం చేశారు.సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర ప్రభుత్వం జడ్ భద్రతలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, అనిత తదితరులు వాహనాల శ్రేణిని తగ్గించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్కార్ట్ లేకుండా నీటి పారుదల శాఖ మంత్రి రామానాయుడు సెక్రటేరియట్‌కు చేరుకోగా మంత్రులు అనిత, సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారథి, డీఎస్‌బీవీ స్వామి, పయ్యావుల కేశవ్, మండిపల్లి, ఒక్కో వాహనంతోనే మంత్రి వర్గ సమావేశానికి చేరుకున్నారు.

# కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్ 11 రోజుల తర్వాత వీడిన సస్పెన్స్



**కేరళ :** కేరళ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. 10 రోజులుగా సాగుతున్న మల్లగుల్లాలు, చర్చల అనంతరం కాంగ్రెస్ అధిష్ఠానం కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును అధికారికంగా ప్రకటించింది. కేసీ వేణుగోపాల్, సతీశన్ మధ్య జరిగిన హోరాహోరీ పోటీలో చివరకు సతీశన్ వైపే అధిష్ఠానం మొగ్గుచూపింది. ఉద్ధండుల మధ్య జరిగిన పోటీలో, పినరయి విజయన్ సర్కార్‌పై పోరాడిన అనుభవం సతీశన్‌కు కలిసి వచ్చింది. దిల్లీలో ఖర్గే, రాహుల్ గాంధీ కసరత్తు, తిరువనంతపురంలో జరిగిన శాసనసభాపక్ష సమావేశం వెరసి కేరళ సీఎంగా సతీశన్ ఎంపిక జరిగింది. బుధవారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ భేటీ అయి తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నిర్ణయాన్ని కేరళ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపా దాస‌మున్షీ, పార్టీ కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ప్రకటించారు."2026 మే 7న తిరువనంతపురంలో జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలో రాష్ట్రంలో సీఎల్పీకి కొత్త నాయకుడిని నియమించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పూర్తి అధికారం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా అనేక ఇతర నాయకులతో సమావేశమైన ఏఐసీసీ పరిశీలకులతో కాంగ్రెస్ అధ్యక్షుడు, సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విస్తృత చర్చలు జరిపారు. ఈ చర్చలన్నింటి ఆధారంగా వీడీ సతీశన్‌ను సీఎల్పీ నాయకుడిగా నియమించాలని నిర్ణయించారు." అని కేరళ ఇంఛార్జ్? దాస్‌మున్షీ అన్నారు. అయితే, ప్రమాణ స్వీకారం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నించగా, తాను కేరళ వెళ్లిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు: కేసీ వేణుగోపాల్‌కేరళ సీఎంగా వీడీ సతీశన్ ఎంపికను స్వాగతిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదని వెల్లడించారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని స్పష్టం చేశారు. సతీశన్ నాయకత్వంలో కేరళ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. "సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు. నేను పూర్తిగా సంతృప్తిగా ఉన్నాను. అధిష్ఠానం నిర్ణయాన్ని శిరసావహిస్తాను. కాంగ్రెస్‌లో హైకమాండ్ నిర్ణయమే శిరోధార్యం. అన్నిరకాలుగా ఆలోచించే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది" అని కేసీ వేణుగోపాల్ మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్‌ను ఎంపిక చేస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు స్వాగతిస్తున్నారని కేరళ౹జజ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ అన్నారు. ూ×జజ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, అలాగే రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ సాయంత్రం 4 గంటలకల్లా తిరువనంతపురం చేరుకుంటారని తెలిపారు. ఆ తర్వాత సాయంత్రం అసెంబ్లీ ప్రాంగణంలో పార్టీ ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశం జరుగుతుందని జోసెఫ్ వెల్లడించారు. ఖణఖీ కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులతో చర్చించిన అనంతరం గవర్నర్‌ను ఎప్పుడు కలవాలనే విషయంపై నిర్ణయం తీసుకుంటమని చెప్పారు.వరుసగా ఆరుసార్లు విజయం ఎర్నాకుళంకు చెందిన సతీశన్ 1964 మే 31న జన్మించారు. రాజకీయాల్లోకి రాకముందు పదేళ్లు కేరళ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. కేరళ స్టూడెంట్స్ యూనియన్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్‌లో కార్యకర్తగా పనిచేశారు. 1996లో జరిగిన తన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందారు. ఆ తర్వాత 2001 నుంచి పరావూర్ నియోజకవర్గంలో వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. ఇటీవలి కాలంలో ప్రతిపక్ష నేతగా పినరయి విజయన్ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేశారు. పదేళ్ల కమ్యూనిస్టుల పాలనకు తెరదించుతూ, 140 స్థానాలకు గాను 102 స్థానాల్లో యూడీఎఫ్ విజయం సాధించడంలో ఆయన వ్యూహాలు కీలకంగా పనిచేశాయి.

# మూడో దశ 'సర్' అమలుకు ఈసీ గ్రీన్ సిగ్నల్.. 16 రాష్ట్రాలు, 3 యూటీల్లో.



**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓటర్ల జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)' ప్రక్రియను మిగిలిన రాష్ట్రాల్లో అమలు చేసేందుకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూడో దశ కింద 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ ప్రక్రియను నిర్వహించనున్నట్టు ఈసీ గురువారం ప్రకటించింది. ఇందులో హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్‌లకు మినహాయింపునిస్తున్నట్టు ఈసీ పేర్కొంది. వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఆయా ప్రాంతాలకు త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తామని స్పష్టం చేసింది.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పేరిట చేపట్టిన ప్రక్షాళన కార్యక్రమం.. 2025 జూన్–సెప్టెంబర్‌లో బిహార్‌లో తొలి దశ కింద నిర్వహించారు. రెండో దశ 2025 అక్టోబర్ 27న.. ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు మొత్తం 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రారంభించింది ఈసీ. ఈ ప్రక్రియ ఫలితంగా మొత్తం ఓటర్ల సంఖ్య సుమారు 10.2 శాతం మేర తగ్గింది. దీంతో ఓటర్ల సంఖ్య 50.99 కోట్ల నుంచి 45.81 కోట్లకు పడిపోయింది. జనగణన ప్రక్రియలో భాగంగా కొ నసాగుతున్న ఇళ్ల జాబితా తయారీకి ఉపయోగించే ఉమ్మడి క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని దృష్టిలో ఉంచుకుని మూడో దశ షెడ్యూల్‌ను ఖరారు చేసినట్లు ఈసీ తెలిపింది. ఈ దశలో 3.94 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు(బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్లను సర్వే చేస్తా రని పేర్కొంది.'సర్' మూడో దశ షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ప్రధాన ఎన్నికల కమి షనర్ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ.. 'ఓటర్లందరూ ప్రత్యేక సమగ్ర సవరణలో ఉత్సాహంగా పాల్గొనాలి.

# ఛార్‌ధామ్ యాత్రలో ఇప్పటి వరకు 38 మంది భక్తులు మృతి



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో ఛార్‌ధామ్ యాత్ర మొదలై 26 రోజులు అవుతోంది. అయితే ఇప్పటికే ఆ యాత్రకు బయలుదేరిన భక్తుల్లో 38 మంది మృతిచెందినట్లు తెలిసింది. వివిధ రకాల ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆ మరణాలు సంభవించాయని ఉత్తరాఖండ్ అధికారులు చెప్పారు. ఏప్రిల్ 19వ తేదీన ఛార్‌ధామ్ యాత్ర మొదలైంది. ఆ రోజున గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఓపెన్ చేశారు. ఆ తర్వాత ఏప్రిల్ 22, 23 తేదీల్లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ టెంపుల్స్ తెరిచారు.కేవలం కేదార్‌నాథ్‌లోనే అత్యధికంగా 21 మంది ప్రాణాలు విడిచినట్లు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ తన నివేదికలో పేర్కొన్నది. ఇక బద్రీనాథ్‌లో ఏడు మంది మరణించినట్లు తెలిసింది. గంగోత్రి, యమునోత్రిలో అయిదేసి మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. గుండెపోటు, ఆల్టిట్యూడ్ సిక్నెస్‌తో పాటు అనేక కారణాల వల్ల మృతిచెందారు. బుధవారం సాయంత్రం వరకు సుమారు 11.81 లక్షల మంది యాత్రికులు ఛార్‌ధామ్ ఆలయాలను సందర్శించారు.కేదార్‌నాథ్‌ను అత్యధికంగా 4.91 లక్షల మంది భక్తులు విజిట్ చేశారు. ఇక బద్రీనాథ్ ఆలయాన్ని 3.02 లక్షల మంది చేరుకున్నారు. యమునోత్రికి 1.94 లక్షల మంది, గంగోత్రికి 1.92 లక్షల మంది విజిటర్స్ వచ్చారు. ఛార్‌ధామ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ల సంఖ్య 33.96 లక్షలు దాటింది. కేదార్‌నాథ్ కోసం సుమారు 11.68 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

# 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ- మే 30 నుంచే అమలు

**న్యూ ఢిల్లీ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) మూడో దశకు సంబంధించి ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన వెలువరించింది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 30 నుంచి దశల వారీగా చేపట్టనున్నట్లు గురువారం తెలిపింది. దిల్లీ, ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్, తెలంగాణ, పంజాబ్, కర్ణాటక, మేఘాలయ, మహారాష్ట్ర, ఝార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, దాద్రానగర్ హవేలి, డామన్ దయ్యూలో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రి య జరగనుంది. అయితే, మంచు ప్రభావిత ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లో వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్ఐఆర్? షెడ్యూల్?ను తర్వాత ప్రకటిస్తామని పేర్కొంది.మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలనఎస్ఐఆర్ మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు ()లు ఇంటింటికీ వెళ్లి దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలను పరిశీలి ంచనున్నారు. వీరికి రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల బూత్ లెవల్ ఏజెంట్లు (లు సహకరించనున్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్‌కు తప్పనిసరిగా లను నియమించాలని ఎన్నికల సంఘం కోరింది.




ఆంధ్రప్రదేశ?లో ఎప్పుడంటే! మరోవైపు, మూడో దశ షెడ్యూల్‌ను రాష్ట్రాల వారీగా ఎన్నికల సంఘం ప్రకటించిం ది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరి యాణా, చండీగఢ్ ప్రాంతాల్లో జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. అనంతరం జులై 21న ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 22న తుది జాబితా విడుదల చేయనున్నారు. తెలంగాణ విషయానికొస్తే! ఇక, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25 నుంచి జులై 24 వరకు దీూాలు ఇంటింటికీ వెళ్లనున్నారు. జులై 31న ముసాయిదా జాబితా విడుదల చేసి, అక్టోబర్ 1న తుది జాబితా ప్రకటించనున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, దిల్లీ, ఝార్ఖండ్, మేఘాలయ రాష్ట్రాల్లో జూన్ 30 నుంచి జులై 29 వరకు పరిశీలన కొనసాగుతుంది. అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల కానుంది. అలాగే, నాగాలాండ్‌లో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 14 వరకు పరిశీలన ఉండగా, నవంబర్ 22న తుది జాబితా విడుదల చేస్తారు. త్రిపురలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 14 వరకు ఇంటింటి పరిశీలన జరగనుంది. డిసెంబర్ 23న తుది జాబితా విడుదల చేయనున్నారు. ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్ రాష్ట్రాల్లో జూన్ 28 వరకు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. జులై 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 4 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అనంతరం తుది జాబితా సెప్టెంబర్ 6న విడుదల కానుంది. అదేవిధంగా, దాద్రా నగర్ హవేలీ, డామన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాల్లో జూన్ 4 నుంచి జూలై 3 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటిక వెళ్లి పరిశీలించున్నారు. అనంతరం ఓటర్ల తుది జాబితాను సెప్టెంబర్ 11న ప్రకటించనున్నారు. ఉత్తరాఖండ్‌లో జూన్ 8 నుంచి జుల్తై 7 వరకు దీూాల పరిశీలన జరిగి, సెప్టెంబర్ 15న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు.ఆ రాష్ట్రాల్లో బంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, ఉత్తర్?ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లలో ూ×= ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఇప్పటివరకు జరిగిన తొలి రెండు దశల్లో 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 59 కోట్లకు పైగా ఓటర్ల వివరాలను సేకరించినట్లు ఈసీ పేర్కొంది. ఆ దశల్లో 6.3 లక్షల బీఎల్ఓలు, 9.2 లక్షల బీఎల్?ఏలు పాల్గొన్నట్లు వెల్లడించింది.

# సంక్షోభాల నివారణలో బ్రిక్స్ నిర్మాణాత్మక పాత్ర

**దిల్లీ:** దిల్లీలోని భారత్ మండపంలో గురువారం ప్రార ంభమైన 2026 బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్వాగతోపన్యాసం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనిక ఘర్షణలు, ఆర్థిక అనిశ్చితులు, వాణిజ్య అవరోధాలు, సాంకేతికత సవాళ్లు, వాతావరణ మార్పులు ప్రపంచ స్వరూపాన్ని మార్చేస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ సంక్షోభాల నివారణలో బ్రిక్స్ కూటమి నిర్మాణాత్మకంగా, స్థిరత్వాన్ని అందించే పాత్రను పోషిస్తుందనే ఆశాభావాన్ని జైశంకర్ వ్యక్తం చేశారు. ప్రపంచ, ప్రాంతీయ పరిణామాలపై సమీక్షించుకోవడానికి, ఈ సంక్లిష్ట పరిస్థితుల్లోనూ పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకునే ఆచరణాత్మక మార్గాలను వెతుక్కోవడానికి ఈ సదస్సులో జరిగే చర్చలు అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. కొత్త సవాళ్లతో అనేక దేశాల ఆందోళనప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సవాళ్లతో పాటు అంచనాలనూ సృష్టిస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంధన భద్రత, ఆహార భద్రత, ఎరువుల లభ్యత, ఆరోగ్య వ్యవస్థలు, ఆర్థిక సహాయం పొందడం వంటి విభాగాల్లో ఏర్పడిన కొత్త సవాళ్లతో అనేక దేశాలు ఆందోళనకు గురవుతున్నాయని ఆయన చెప్పారు. బ్రిక్స్ కూటమి దేశాల ఆర్థిక వృద్ధి కొనసాగాలంటే సప్లై చైన్లలో స్థిరత్వం, మార్కెట్ల వైవిధ్యీకరణ అనే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రపంచ రాజకీయ అస్థిరతలు, వాణిజ్య అంతరాయాలతో ఎదుర్కొనేందుకు ఆచరణాత్మక మార్గాలను బ్రిక్స్ దేశాలు కనుగొనాలని భారత విదేశాంగ మంత్రి కోరారు.'శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి'"ఇప్పుడు సైనిక సంఘర్షణలకు పాల్పడుతున్న దేశాలు, శాంతి చర్చలకు అధిక



ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో శాంతి, భద్రతల పరిరక్షణ జరగాలి. ఇక ఇదే సమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై బ్రిక్స్ దేశాలు అన్నింటికీ అమితమైన ఆసక్తి ఉంది. ఉగ్రవాదంపై బ్రిక్స్ కూటమి ఉమ్మడి పోరు జరపాలి. వాతావరణ మార్పులు యావత్ ప్రపంచ దేశాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాతావరణ మార్పులపై బ్రిక్స్ దేశాల చర్చలు సమానత్వం, విభిన్నమైన బాధ్యతలను కలిగిన ఉమ్మడి సూత్రాలను సమర్థించే దిశగా జరగాలి. ఈ విభాగంలో సుస్థిర అభివృద్ధి భావనను మనమంతా ముందుకు తీసుకెళ్లాలి" అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. బ్రిక్స్ పురోగతికి సంస్థాగత సంస్కరణలు అత్యవసరం"బ్రిక్స్ కూటమిని సంస్థాగతంగా అభివృద్ధి చేసే అంశంపై ఇప్పుడు చర్చలు ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఈ కూటమి పురోగతికి సంస్థాగతమైన సంస్కరణ లు అత్యవసరం. అధ్యక్ష హోదాలో దీనిపై భాగస్వామ్య దేశాలతో భారత్ నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. కొత్త సభ్య దేశాల అభిప్రాయాలనూ సేకరిస్తోంది. ఈ కూటమిని మరింత సమ్మిళితంగా, సహకార భావనతో కూడినదిగా మార్చడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత బ్రిక్స్ యంత్రాంగాలను సమీక్షించి, అప్‌డేట్ చేస్తోంది. బ్రిక్స్ కూటమి సాఫీగా ముందుకు సాగాలంటే సభ్యదేశాలు వివిధ ముఖ్యమైన అంశాలపై ఏకాభిప్రాయాన్ని వచ్చి, వాటికి కట్టుబడి ఉండటం అత్యవసరం" అని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు.'టెర్రరిజంపై అస్సలు కనికరం చూపవద్దు'మరోవైపు, ఉగ్రవాదంపై కూడా జైశంకర్? తీవ్రంగా స్పందించారు. టెర్రరిజంపై అస్సలు కనికరం చూపవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాద నివారణకై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లాంటి అంతర్జాతీయ సంస్థల్లో త్వరగా మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ శాంతి, స్థిరత్వానికి ఉగ్రవాదమే పెద్ద ముప్పు అని ఆయన పేర్కొన్నారు. "ఉగ్రవాదం ఒక నిరంతర ముప్పుగా మిగిలి ఉంది. అది ఏ రూపంలో ఉన్నా దాన్ని అస్సలు సమర్థించలేం" అని ఆయన చెప్పారు.

# భారత వాణిజ్య నౌకపై ఒమన్ తీరంలో దాడిని ఖండించిన కేంద్రం



**దిల్లీ:** ఒమన్ తీరంలో భారత వాణిజ్య నౌకపై బుధవారం దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిని తాజాగా కేంద్ర ప్రభుత్వం ఖండించింది. ఈ దాడిని ఖండిస్తూ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ దాడి ఎంతమాత్రం అంగీకరించదగినది కాదని వ్యాఖ్యానించింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడిని ఖండిస్తున్నామని తెలిపింది.ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి రణధీర్ జైశ్వాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. వాణిజ్య నౌకలపై దాడి చేస్తూ, సాధారణ ప్రజల్ని ప్రమాదంలోకి నెట్టడాన్ని భారత్ ఖండిస్తోందన్నారు. వాణిజ్య స్వేచ్ఛకు, నావిగేషన్‌కు ఆటంకం కలిగించే చర్యలను నివారించాలని సూచించారు. ఈ ఘటనలో నౌకలోని భారత సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నట్లు రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. భారత నౌకపై దాడి తర్వాత వెంటనే స్పందించి, భద్రత కల్పించిన ఒమన్ అధికారులకు ప్రభుత్వం ధన్యవాదాలు తెలిపింది. అయితే, ఈ దాడికి పాల్పడింది ఎవరూ అనే విషయాన్ని భారత్ మాత్రం వెల్లడించలేదు.అంతకుముందు ఇదే అంశంపై యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యూకేఎంటీఓ) సంస్థ స్పందించింది. సముద్ర తీరంలో ఒక దాడి జరిగినట్లు వెల్లడించింది. ఒక నౌకను స్వాధీనం చేసుకున్నట్లు కూడా తెలిపింది. గల్ఫ్, ఒమన్ తీరంలో ఇటీవల తరచూ దాడులు జరుగుతుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. పలు నౌకలపై దాడి చేస్తుండటంతోపాటు, చమురు క్షేత్రాలపైనా దాడులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో నౌకల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు.. పలువురు కార్మికులు మృతి



**భోపాల్, మే 14:** మధ్యప్రదేశ్ దేవాస్ జిల్లాలో ఘోర విషాదం జరిగింది. జిల్లాలో టోంక్ కాలాన్ ప్రాంతంలో బాణాసంచా తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందగానే జిల్లా ఉన్నతాధికారులతోపాటు పోలీసులు బాణాంసంచా తయారీ కర్మాగారం వద్దకు చేరుకున్నారు.స్థానికుల సహాయంలో క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భారీ శబ్దంతో ఈ పేలుడు సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ పేలుడు దాటికి పరిసర ప్రాంతాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

# దిల్లీ బ్లాస్ట్ కేసు- 7,500 పేజీలతో ఛార్జిషీట్- 10మంది నిందితులపై ఆరోపణలు

: దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుడు(మృతి) సహా 10 మందికి అల్‌ఖైదాతో సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ తేల్చింది. ఈ ఘటనలో జిహాదీ కుట్రకోణం ఉన్నట్లు తెలిపింది. అందుకు సంబంధించి ఫోరెన్సిక్, సాంకేతిక ఆధారాలు లభ్యమైనట్లు పేర్కొంది. ఈ మేరకు పటియాలా హౌజ్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో 7,500 పేజీల ఛార్జిషీటు సమర్పించింది.ఆరు రాష్ట్రాల్లో విస్తృత దర్యాప్తు జమ్ముకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదే శ్, మహారాష్ట్ర, గుజరాత్, దిల్లీ ప్రాంతాల్లో విస్తృతంగా దర్యాప్తు నిర్వహించినట్లు ఎన్ఐఏ తెలిపింది. 588మంది వాంగ్మూలాలు నమోదు చేసింది. 395కుపైగా పత్రాలు, 200కుపైగా సాక్ష్యాలు సేకరించినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ హై-ఇంటెన్సిటీ వాహన ఆధారిత ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్ (వీబీఐఈడీ) పేలుడుతో భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు వెల్లడించింది. ప్రధాన నిందితుడు ఉమర్ ఉన్ నబీ (మృతి) సహా మొత్తం 10 మంది అల్-ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ (ఏక్యూఐఎస్) అనుబంధ సంస్థ అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (ఏజీయూహెచ్)తో సంబంధాలు కలిగి ఉన్నారు. ఏక్యూఐఎస్ మరియు దాని అనుబంధ సంస్థలను కేంద్ర హోంశాఖ 2018 జూన్‌లో ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించినట్లు ఎన్ఐఏ గుర్తుచేసింది. ఈ కేసులో యూఏ(పీ)ఏ చట్టం-1967,




భారతీయ న్యాయ సంహిత-2023, ఎక్స్‌ప్లోసివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్-1908, ఆర్మ్స్ యాక్ట్-1959, ప్రజా ఆస్తుల నష్టం నివారణ చట్టం-194 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది.ఆపరేషన్ హెవెన్లీ హింద్ కుట్‌సాంకేతిక, ఫోరెన్సిక్ దర్యాప్తు ద్వారా భారీ జిహాదీ కుట్రను ఛేదించినట్లు ఎన్ఐఏ పేర్కొంది. కొందరు వైద్య వృత్తిలో ఉన్న నిందితులు కూడా ఏక్యూఐఎస్/ఏజీయూహెచ్ సిద్ధాంతాలకు ప్రభావితమై ఈ దాడికి పాల్పడ్డారని తెలిపింది. 2022లో శ్రీనగర్‌లో జరిగిన రహస్య సమావేశంలో తుర్కియే మార్గంగా ఆఫ్గానిస్థాన్‌కు వెళ్లే ప్రయత్నం విఫలమైన తర్వాత నిందితులు ఏజీయూహెచ్ ఇంటిరిమ్ పేరిట సంస్థను పునర్వ్యవస్థీకరించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పడిన భారత ప్రభుత్వాన్ని కూల్చివేసి షరియా పాలనను అమలు చేయాలనే లక్ష్యంతో ఆపరేషన్ హెవెన్లీ హింద్ ప్రారంభించినట్లు ఎన్ఐఏ వెల్లడించింది.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111